స్కాన్ చేయండి

www.vaarthavedhikasurya.com

PRGI NO:- TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

| యాదాద్రి భువనగిరి | సంపుటి: 2 | సంచిక: 91 | బుధవారం, 19 ఆగస్టు, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి | పేజీలు: 8 | వెల: 5-00 |
|---|---|---|---|---|---|---|
| YADADRI BHUVANAGIRI | VOLUME : 2 | ISSUE : 91 | WEDNESDAY, AUGUST 19, 2026 | EDITOR : POLOJU SRINIVASA CHARY | PAGES : 8 | RS : 5-00 |


పేదల కోసం 'భూలక్ష్మి' పథకం

టీఆర్ఎస్ అధికారంలోకి వస్తే భూలక్ష్మి కింద ఎకరం పంపిణీ: కల్వకుంట్ల కవిత



2 లో..

## 2029లో 117 సీట్లతో

# అధికారం మాదే

- ఆత్మగౌరవం, సామాజిక న్యాయం కోసం పోరాటం
- సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గొప్ప యోధుడు
- హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై విగ్రహావిష్కరణ
- బిఆర్ఎస్‌లా సొంతవాళ్లకు పదవులు ఇవ్వలేదు
- ఉద్యమకారులను గుర్తించి ఆదుకుంటున్నాం
- విగ్రహావిష్కరణ సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి





హైదరాబాద్, ఆగస్టు 18 (వార్త వేదిక సూర్య):


సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పోరాటం అద్భుతం అని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అభివర్ణించారు. అమరవీరుల స్థూపానికి ఉన్న ప్రాధాన్యతే పాపన్న విగ్రహానికి ఉండాలని స్పష్టం చేశారు. మంగళవారం హైదరాబాద్‌లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై ఆయన విగ్రహాన్ని మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆత్మ గౌరవం, సామాజిక న్యాయం కోసం పోరాడిన గొప్ప యోధుడని కొనియాడారు. అమరవీరుల స్థూపానికి ఎంత ప్రాధాన్యం ఉంటుందో పాపన్న విగ్రహానికి కూడా అంతే ప్రాధాన్యం ఉండాలని అన్నారు. బీసీ నేతల విజ్ఞప్తి మేరకు నెక్లెస్ రోడ్డుపై పాపన్న విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. చరిత్రను చెప్పుకోవడంలో మనం వెనుకబడ్డా మని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆరఎస్ దుష్ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. అక్రమ సంపాదనతో సోషల్ విడియాలో దుష్ప్రచారం చేస్తున్నారంటూ బీఆరఎస్ పార్టీపై విరుచుకుపడ్డారు. 2029లో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని సీఎం రేవంత్ జోస్యం చెప్పారు. తలరాతలు మారాలంటే చదువు ఒక్కటే మార్గమని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. డీలిమిటేషన్ జరిగితే 117 సీట్లతో అధికారంలోకి వస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు. కేసీఆర్ సీఎం అయితే.. ఆయన కుమారుడు వర్కింగ్ ప్రెసిడెంట్ అయ్యారని గుర్తు చేశారు. కానీ రేవంత్ ముఖ్యమంత్రి అయితే.. మహేష్ కుమార్ గౌడ్ పీసీసీ చీఫ్ అయ్యారని.. అలాగే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే సీతక్క, వాకిటి శ్రీహరి మంత్రులయ్యారని సోదాహరణంగా వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత ఉద్యమకారులకు మిగతా 2లో..

## బీసీలకు 34 శాతం

# రిజర్వేషన్

- గ్రామీణ ప్రాంతాల్లో 34%, పట్టణ ప్రాంతాల్లో 33.1%
- అక్టోబర్‌లో స్థానిక సంస్థల ఎన్నికలు
- మేయర్ల ఎన్నికలకు ప్రత్యక్ష పద్దతిలో వెళ్లాలని నిర్ణయం
- ఆర్థిక సంఘం నిధులు నష్టపోకుండా సకాలంలో ఎన్నికల నిర్వహణ
- దాదాపు 55కు పైగా అజెండా అంశాలపై చర్చ

అమరావతి, (వార్త వేదిక సూర్య):



స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్లపై కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. గ్రామీణ ప్రాంతాల్లో బీసీలకు 34% రిజర్వేషన్లు కల్పించాలని నిర్ణయించింది. అలానే పట్టణ ప్రాంతాల్లో బీసీలకు 33.1శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని నిర్ణయించింది. ఎన్నికల హావి మేరకు బీసీలకు రిజర్వేషన్లను పెంచే అంశంపై ప్రభుత్వం ఇప్పటికే కసరత్తు చేసిన నేపథ్యంలో కేబినెట్ నిర్ణయంకు ప్రాధాన్యత సంతరించుకుంది. స్థానిక సంస్థల ఎన్నికలను అక్టోబర్‌లోగా నిర్వహించాలని మంత్రివర్గం నిర్ణయించింది. కేంద్ర ఆర్థిక సంఘం నుంచి రావాల్సిన సుమారు రూ.16,500 కోట్ల నిధులు నష్టపోకుండా ఉండేందుకు ఎన్నికలను సకాలంలో నిర్వహించాల్సిన అవసరాన్ని కేబినెట్ పరిగణనలోకి తీసుకుంది. బిసిలకు రిజర్వేషన్లు కల్పించడంతో పాటు, మేయర్ల ఎన్నికలకు ప్రత్యక్ష పద్ధతిలో వెళ్లాలని క్యాబినెట్ నిర్ణయం తీసుకుంది. కర్నూలులో అగస్త్య గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. విశాఖలో అక్షత్ గ్రీన్‌టెక్ సోలార్ సెల్, మాడ్యూల్ ప్లాంట్, డేటా సెంటర్ల ప్రతిపాదనలకు ఆమోదం ఇచ్చింది. తిరుపతి, సూర్యలంక, కేశరపల్లి, కాకినాడలో స్టార్ హోటళ్ల ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. ఏపీ సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ సమావేశం ముగిసింది. దాదాపు 55కు పైగా అజెండా అంశాలపై కేబినెట్ సుదీర్ఘంగా చర్చించి.. పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపింది. ముఖ్యంగా స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లు, స్థాని క ఎన్నికలు, మేయర్లు, మున్సిపల్ చైర్మన్ల ప్ర త్యక్ష ఎన్నికలు, పరిశ్రమలు, ఇంధనం, పర్యా టకం, విద్య, ఉద్యోగాలు, మౌలిక వసతులకు సంబంధించిన పలు అంశాలపై కేబినెట్ నిర్ణయాలు తీసుకుంది. మున్సిపాలిటీలు, ము న్సిపల్ కార్పొరేషన్లలో మేయర్లు, చైర్మన్ల ఎన్ని కలను ప్రత్యక్ష పద్ధతిలో నిర్వహించేందుకు కేబినెట్ నిర్ణయం తీసుకుంది. అలాగే డిప్యూటీ మేయర్లు, డిప్యూటీ చైర్మన్ల విషయంలో పాత విధానాన్ని కొనసాగిస్తూ.. ఒక్కరికి మాత్రమే పరిమితం చేయాలని నిర్ణయించింది. పరిశ్రమలు, ఐటీ, ఇంధనం, పర్యాటక రంగాలకు సంబంధించి కూడా కేబినెట్ పలు కీలక ప్రతిపాదనలకు ఆమోదం తెలిపింది. కర్నూలులో అగస్త్య గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టు ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అలాగే 12 గిగావాట్ల సిలికాన్ ఇంగాట్, వేఫర్ ఎ'లాంట్ ప్రతిపాదనలకు ఆమోదం తెలిపింది. విశాఖపట్నంలో అక్షత్ గ్రీన్‌టెక్ ఆధ్వర్యంలో సోలార్ సెల్, మాడ్యూల్ ఎ'లాంట్, డేటా సెంటర్ల మిగతా 2లో..



వెంకయ్యానాయుడిని

# ఆదర్శంగా తీసుకోండి

- సామాన్యుడిగా వచ్చి.. అసామాన్యుడిగా ఎదిగారు
- కార్యకర్తలకు బిజెపి అధ్యక్షుడు నబీన్ హితోక్తి

2 లో..

# ప్రతి నీటి చుక్కకూ లెక్క..

- తాగునీటికే తొలి ప్రాధాన్యం.. పంటలకూ భరోసా కల్పించాలి
- అందుబాటులో ఉన్న నిల్వల ఆధారంగానే నిర్ణయాలు
- కృష్ణా బేసిన్‌లో 76.63 శాతం.. గోదావరి బేసిన్‌లో 68.1 శాతం నిల్వలు
- నాగార్జునసాగర్‌లో 164 టీఎంసీల నీరు.. ఇంకా 47 శాతం వరద జలాలకు అవకాశం
- సింగూరు మరమ్మతులకు అత్యధిక ప్రాధాన్యం
- అంతర్రాష్ట్ర జల వివాదాలపై పటిష్ట వాదనకు సమగ్ర కార్యాచరణ
- నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య):



ఆకాశం వైపు ఆశగా చూడటం ఒక్కటే జల నిర్వహణ కాదు... ఆనకట్టలో ఎంత నీరుంది, అందులో నిజంగా వినియోగించగలిగేది ఎంత, తాగునీటికి ఎంత కాపాడాలి, నిలువునా ఉన్న పంటకు ఎంత అందించగలం అన్న ప్రతి లెక్కలో శాస్త్రీయత, వాస్తవికత ఉండాలని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో మిగిలిన వర్షాకాలంపై అనిశ్చితి కొనసాగుతున్నందున 'తాగునీటి భద్రతకు తొలి ప్రాధాన్యం... అదే సమయంలో అందుబాటులో ఉన్న నీటితో ఖరీఫ్ పంటలకు గరిష్ఠ రక్షణ' అనే సూత్రంతో ముందుకు సాగాలని అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు. మంగళవారం జలసౌధలో రాష్ట్రంలోని జలాశయాల నీటిమట్టాలు, ప్రవాహాలు, మిగిలిన ఖరీఫ్ సీజన్‌కు సాగునీటి అవకాశాలపై మంత్రి ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. రాబోయే సెప్టెంబర్, అక్టోబర్ మిగతా 2లో..

# ఎస్ఐఆర్ పేరుతో

## ఓట్ల తొలగింపునకు కుట్ర

- అర్హులైన ప్రతి ఓటును కాపాడుకోవాలి
- బూత్‌స్థాయి నుంచి అప్రమత్తంగా ఉండాలి
- ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు

హైదరాబాద్, ఆగస్టు 18 (వార్తా వేదిక సూర్య):



ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) పేరుతో అర్హులైన ఓటర్లను జాబితా నుంచి తొలగించే ప్రమాదం ఉందని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు ఆరోపించారు. అర్హులైన ప్రతి ఓటరు ఓటు హక్కును కాపాడేందుకు కాంగ్రెస్ శ్రేణులు అప్రమత్తంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్‌లో నిర్వహించిన ఎస్ఐఆర్ ఫేజ్-2 సమీక్ష సమావేశంలో మంత్రి పాల్గొని పార్టీ నాయకులు, బూత్‌స్థాయి ఏజెంట్లు, సూపర్‌వైజర్లకు దిశానిర్దేశం చేశారు. సిర్పూర్, ఆసిఫాబాద్ నియోజకవర్గాల్లో 84,990 అనుమానాస్పద నమోదులు, 48,139 ఓట్లు తొలగింపు జాబితాలో ఉన్నాయని తెలిపారు. ఇందులో అర్హులైన వారి పేర్లు కూడా ఉండే అవకాశం ఉన్నందున ప్రతి ఓటును క్షేత్రస్థాయిలో పరిశీలించాలని సూచించారు. పట్టణ, మండల, గ్రామ, బూత్ స్థాయిలో నిరంతరం సమీక్షలు మిగతా 2లో..





పెట్టుబడిదారులకు స్వర్గధామం

# తెలంగాణ

- క్లీన్ ఎనర్జీ మ్యానుఫాక్చరింగ్ హబ్‌గా రాష్ట్రం
- పెట్టుబడిదారులు, ఆవిష్కర్తలు, శాస్త్రవేత్తలకు ఆహ్వానం
- 2035 నాటికి 26,000 మెగావాట్ల సోలార్, 8,000 మెగావాట్ల విద్యుత్ లక్ష్యం
- హైటెక్స్‌లో 'ఇండియా ఎనర్జీ సమ్మిట్ ప్రారంభించిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

2

## ఇందిరమ్మ ఇళ్లకు

# రూ.230కే సిమెంట్

- పేదల ఇళ్ల నిర్మాణానికి పారిశ్రామిక తోడ్పాటు
- సామాజిక బాధ్యతను ప్రశంసించిన మంత్రి పొంగులేటి

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య):

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో పేద ప్రజల సొంతింటి కలను సాకారం చేయాలనే సంకల్పంతో ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో సిమెంట్ పరిశ్రమలు భాగస్వాములు కావాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార / పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విజ్ఞప్తి చేశారు. మంగళవారం సచివాలయంలోని తన కార్యాలయంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి అవసరమైన సిమెంట్ ధరల తగ్గింపుపై ఆయా పరిశ్రమల యాజమాన్యాలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం కేవలం గృహ నిర్మాణ కార్యక్రమం మాత్రమే కాదని, మిగతా 2లో..





# ఓర్వకల్లు డ్రోన్ సిటీకి ప్రపంచవ్యాప్త గుర్తింపు

- అన్ని రంగాల్లో పెరిగిన డ్రోన్ వినియోగం
- ముఖ్యమంత్రి చంద్రబాబు విజన్‌తో పారిశ్రామికవేత్తల రాక
- డ్రోన్ల ఎగుమతితో పెరగనున్న దేశ ఖ్యాతి
- డ్రోన్ కంపెనీల సిఇవోలతో రామ్మోహన్ నాయుడు భేటీ

2

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి:2 | సంచిక: 91
బుధవారం 19 ఆగస్టు, 2026

## ఇందిరమ్మ ఇళ్లకు రూ.230కే సిమెంట్

(మొదటి పేజీ తరువాయి)

పేద కుటుంబాలకు గౌరవప్రదమైన జీవితం, సామాజిక భద్రత, ఆత్మగౌరవాన్ని కల్పించే మహాయజ్ఞమని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా హైదరాబాద్ మినహా మొదటి విడత లో 4.50లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసినట్లు తెలిపారు. వీటిలో ఇప్పటికే గణనీయ సంఖ్యలో 85 శాతం ఇళ్ల శ్లాబులు పూర్తయ్యాయని, మిగిలిన 15 శాతం ఇళ్లు వివిధ నిర్మాణ దశల్లో వేగంగా కొనసాగుతున్నాయని చెప్పారు. రెండో విడతలో నియోజకవర్గానికి రెండు వేల చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా రెండున్నర లక్షల ఇళ్లు మంజూరు చేశాం. ప్రతి పేద కుటుంబం సొంత ఇంటిలో నివసించే వరకు ప్రభుత్వం తన బాధ్యతను పూర్తి నిబద్ధతతో నిర్వర్తిస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ బృహత్తరమైన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో సిమెంట్ పరిశ్రమల యాజమాన్యాలు కూడా భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఇందిరమ్మ ఇళ్లకు అవసరమైన సిమెంట్‌ను తక్కువ ధరకే అందించాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం, పరిశ్రమలు, ప్రజలు కలిసి పనిచేస్తే తెలంగాణలో గుడిసెలు లేని రాష్ట్రం లక్ష్యాన్ని త్వరితగతిన సాధించవచ్చని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని ఒక ప్రజా ఉద్యమంగా మార్చేందుకు ప్రతి వర్గం సహకారం అందించాలని పిలుపునిచ్చారు. పేదవాడికి ప్రత్యక్షంగా, పరోక్షంగా సహాయమందిస్తే ప్రభుత్వంతో పాటు పరిశ్రమల యాజమాన్యాలను కూడా చిరస్థాయిగా గుర్తుపెట్టుకుంటారని అన్నారు. మంత్రిగారి విజ్ఞప్తి మేరకు ఒక్కో బస్తాను 230 రూపాయిలకు ఇవ్వడానికి యాజమాన్యాలు అంగీకరించాయి. ఈసందర్బంగా మంత్రి పొంగులేటి యాజమాన్యాలకు కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో పరిశ్రమల యాజమాన్యాలతోపాటు హౌసింగ్ సెక్రటరీ వి.పి.గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ పేరుతో ఓట్ల తొలగింపునకు కుట్ర

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహించాలని జూపల్లి అన్నారు. బూత్‌స్థాయి ఏజెంట్లు ప్రతి ఇంటికీ వెళ్లి ఓటర్ల వివరాలను పరిశీలించాలని సూచించారు. నోటీసుల కోసం ఎదురు చూడకుండా అవసరమైన ఆధారాలతో ఫారం-7 సమర్పించి అర్హులైన ఓటర్ల పేర్లు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం మీడియాతో మంత్రి మాట్లాడుతూ.. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఎస్ఐఆర్ ప్రక్రియ పేరుతో పెద్ద సంఖ్యలో ఓట్లను తొలగించే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. తెలంగాణలోనూ భారీగా ఓట్లు తొలగిపోయే ప్రమాదం ఉందని, కాంగ్రెస్ శ్రేణులు దీనిని అత్యంత సీరియస్‌గా తీసుకోవాలని అన్నారు. "మన ఓటును మనమే కాపాడుకోవాలి. అర్హులైన ఒక్క ఓటు కూడా తొలగిపోకుండా ప్రతి కార్యకర్త బాధ్యతగా పనిచేయాలి" అని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమర్థంగా అమలు చేస్తోందని జూపల్లి తెలిపారు. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో సాగునీరు, రహదారులు, తాగునీరు, విద్య, వైద్యం, పారిశ్రామిక రంగాల అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని చెప్పారు. సమావేశంలో ఎమ్మెల్సీ దండే విఠల్, డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణ, ఆసిఫాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి శ్యాంనాయక్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అనిల్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 2029లో 117 సీట్లతో పక్కా అధికారం

(మొదటి పేజీ తరువాయి)

కీలక పదవులు ఇచ్చామని గుర్తు చేశారు. శ్రీకాంతచారి తల్లి శంకరమ్మ, చాకలి ఐలమ్మ మనవరాలికి పదవులిచ్చామని పేర్కొన్నారు. అయితే కేసీఆర్ మాత్రం ఎర్రబెల్లి, వినోద్‌రావుకు పదవులిచ్చారని వ్యంగ్యంగా అన్నారు. కేసీఆర్ సీఎం అయితే.. వారి కుటుంబ సభ్యులకు ఫామ్‌హౌజ్‌లు వచ్చాయని ఎద్దేవా చేశారు. అదే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పేదలకు ఇందిరమ్మ ఇళ్లు వస్తున్నాయని వివరించారు. దిశ బాగుంటుందని కేసీఆర్ కొత్త సచివాలయం కట్టుకున్నారని తెలిపారు. కానీ కేసీఆర్ దిశ, దశ బాగా లేదు.. అందుకే తాను, భట్టి సచివాలయంలో ఉన్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. బీసీల లెక్కలు తేల్చిన తొలి ప్రభుత్వం మాదేనని అన్నారు. కేసీఆర్ చేసిన రూ.8 లక్షల కోట్ల అప్పు తెలంగాణ పాలిట ముప్పుగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. వడ్డీలు కట్టగా మిగిలిన డబ్బుతోనే సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. గీత కార్మికుల వృత్తిని కాపాడే బాధ్యత తమ ప్రభుత్వానిదేనని రేవంత్‌రెడ్డి తెలిపారు. అర్హత ఉన్న గీత కార్మికులకు పెన్షన్లు అందించేలా ఆదేశాలు ఇచ్చామని చెప్పారు. ఇరిగేషన్ కాల్వలపై ఈత, తాటి చెట్లను పెంచే చర్యలు చేపడతామని వెల్లడించారు. అలాగే గౌడ సామాజికవర్గం సహకారంతో వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ మరోసారి అధికారంలోకి వస్తుందని సీఎం ధీమా వ్యక్తం చేశారు. పీసీసీ అధ్యక్షుడిగా మహేశ్‌కుమార్ గౌడ్‌తో కలిసి పనిచేస్తున్నామని, తమ కాంబినేషన్‌లో 2029లోనూ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని అన్నారు. ఇందిరమ్మ పాలనలో తెలంగాణ బహుజనుల తెలంగాణగా మారుతుందని సీఎం అన్నారు. సామాజిక న్యాయం, సమాన అవకాశాలు కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. సర్వాయి పాపన్న ఆలోచనలకు అనుగుణంగా పేదలు ఆత్మగౌరవంతో జీవించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. పేదలకు ఇందిరమ్మ ఇళ్లు, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, సన్నబియ్యం వంటి కార్యక్రమాలను ప్రస్తావించారు. గత పదేళ్ల పాలనపై సీఎం తీవ్ర విమర్శలు చేశారు. గత పాలకులు కులవృత్తులు చేసుకోవాలని చెప్పారని, తమ ప్రభుత్వం మాత్రం సామాజిక న్యాయానికి ప్రాధాన్యం ఇస్తోందన్నారు. 'కేసీఆర్‌ది ఫ్యామిలీ జస్టిస్ అయితే.. మాది సోషల్ జస్టిస' అని వ్యాఖ్యానించారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌కు 117 సీట్లు వస్తాయని రేవంత్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రజలదేనని, మరోసారి పాత పాలనకు వెళ్లకుండా ప్రజలు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని కోరారు. ప్రభుత్వం కుటుంబంలా పనిచేస్తోందని, ఏ సమస్య ఉన్నా చర్చించి పరిష్కరించుకునే విధానాన్ని అనుసరిస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, శ్రీధర్‌బాబు, సీతక్క తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యేలు, ఎంపీలు, కాంగ్రెస్ నాయకులతో పాటు బీసీ సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# బీసీలకు 34% రిజర్వేషన్

(మొదటి పేజీ తరువాయి)

ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలకు కూడా కేబినెట్ ఆమోదం తెలిపింది. పెట్టుబడుల ప్రోత్సాహక మండలి తీసుకున్న నిర్ణయాలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. తిరుపతి, సూర్యలంక, కేశరపల్లి, కాకినాడ ప్రాంతాల్లో స్టార్ హోటళ్ల ఏర్పాటుకు కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇంధన రంగంలో హైబ్రిడ్, సోలార్ ప్రాజెక్టుల ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలను కేబినెట్ ఆమోదించింది. అమరావతి రైల్వే లైన్ కోసం భూసేకరణ, ల్యాండ్ పూలింగ్‌కు సంబంధించిన అంశంపైనా నిర్ణయం తీసుకుంది. హ్యామ్ మోడల్‌లో రూ.7,469.46 కోట్లతో రోడ్లు, పార్కుల అభివృద్ధి చేపట్టాలని నిర్ణయించింది. రాష్ట్రంలో మౌలిక వసతులను మరింత బలోపేతం చేసే దిశగా ఈ నిర్ణయాలు తీసుకున్నట్లు తెలుస్తోంది. ఉద్యోగాల విషయంలోనూ కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. 10,060 పోస్టులతో జాబ్ క్యాలెండర్ ప్రకటించేందుకు ఆమోదం తెలిపింది. బీసీ విద్యార్థుల కోసం జేఈఈ, నీట్ పరీక్షల శిక్షణా కేంద్రాల ఏర్పాటుకు కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఉన్నత విద్యా రంగానికి సంబంధించి ప్రైవేట్ యనివర్సిటీల ఏర్పాటు బిల్లుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఉన్నత విద్యలో ఫీజుల నిర్ణయానికి కొత్త కమిషన్ ఏర్పాటు చేసే బిల్లుకు కూడా ఆమోదం తెలిపింది. దీంతో రాష్ట్రంలోని ఉన్నత విద్యా వ్యవస్థలో మరిన్ని మార్పులకు మార్గం సుగమం కానుంది. ఏపీఎస్‌బీసీఎల్‌కు రూ.5 వేల కోట్ల వర్కింగ్ క్యాపిటల్ రుణం ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదం తెలిపింది. అవయవ మార్పిడికి సంబంధించిన ట్రాన్సప్లాంటేషన్ బిల్లుకు కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మరోవైపు హెచఎనఎసఎస్ ఫేజ్‘2 నీటి ప్రాజెక్టులపైనా మంత్రివర్గ సమావేశంలో చర్చ జరిగింది. ఇదిలావుంటే ద్రవ్యోల్బణం పెరుగుతున్నందున ధరల నియంత్రణకు చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర మంత్రివర్గం అంజెడా అంశాలు ముగిశాక వివిధ పరిణామాలపై సీఎం చర్చించారు. సోషల్ విడియాలో వస్తున్న నెగిటివ్ కామెంట్లపై ధీటుగా స్పందించాలని మంత్రులకు సూచించారు. అక్టోబర్‌లోగా స్థానిక ఎన్నికలు జరగకుంటే రూ.12150 కోట్లు అర్బన్ లోకల్ బాడీ నిధులు కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. న్యాయ పరిధిలో 23 మున్సిపాలిటీల విలీన పక్రియను తర్వాత చూసుకుందామని.. ముందైతే అన్నింటిలోనూ ఎన్నికలు నిర్వహించాలని ముఖ్యమంత్రి చెప్పుకొచ్చారు. మద్యం బ్రాండ్‌లు పిచ్చి పిచ్చి పేర్లతో రాకుండా కమిటీ జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. అక్రమార్కులు కంటైనర్లలో ఇసుక తరలింపునకు యత్నిస్తుంటే కఠిన చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

## వెంకయ్యనాయుడిని ఆదర్శంగా తీసుకోండి

**విశాఖపట్నం, ఆగస్టు 18 (వార్త వేదిక సూర్య):**

కార్యకర్త నుంచి జాతీయ నాయకుడిగా ఎదిగిన భారత మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్యనాయుడు పోరాటాల స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని బీజేపీ శ్రేణులకు ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ స్పష్టం చేశారు. మంగళవారం విశాఖపట్నంలో పార్టీ శ్రేణులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా బీజేపీ చీఫ్ నితిన్ నబిన్ మాట్లాడుతూ.. ప్రపంచంలోనే బీజేపీ అతి పెద్ద పార్టీగా ఉందని అన్నారు. దేశాన్ని మరింత శక్తిమంతంగా చేయడానికి సంకల్పం తీసుకోవాలని ప్రతి కార్యకర్తకు సూచించారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో దేశంలో మంచి పాలన అందుతుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో కూటమికి మంచి విజయాన్ని అందించిన ప్రజలకు ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు తెలిపారు. సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తుందని చెప్పారు. యువతను ప్రభుత్వం విద రాళ్లు విసిరేందుకు వాడితే.. మనం దేశ నిర్మాణానికి వాడుతున్నామని చెప్పారు. దేశంలోని యువతతో మమేకం కావాలని ఈ సందర్భంగా పార్టీ కేడర్‌కు సూచించారు. బీజేపీ జాతీయ వాదంతో ముందుకెళ్లాల్సి ఉందన్నారు. అన్ని వర్గాల వద్దకు వెళ్లి పార్టీని ముందుకు తీసుకెళ్లి.. బలోపేతం చెయ్యాలని పార్టీ శ్రేణులను ఆయన దిశానిర్దేశర చేశారు. వికసిత్ భారత్, వికసిత్ ఆంధ్రాప్రదేశ్ దిశగా పనిచేయాలని శ్రేణులకు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఏపీలో ఈ ఏడాదిలో జరిగిన అభివృద్ధిపై పుస్తకాన్ని జాతీయ బీజేపీ చీఫ్ నితిన్ నబిన్ ఆవిష్కరించారు. అలాగే ఆంధ్రప్రదేశ్ నుంచి బీజేపీ జాతీయ కమిటీలో పదవులు పొందిన దగ్గుబాటి పురందేశ్వరి, విష్ణువర్ధన్ రెడ్డిని ఈ సందర్భంగా నితిన్ నబిన్ సన్మానించారు.

## పేదల కోసం 'భూలక్ష్మి' పథకం

**హైదరాబాద్, ఆగస్టు 18 (వార్త వేదిక సూర్య):**

తాము అధికారంలోకి వస్తే 'భూలక్ష్మి' పేరుతో పేదలకు భూమి పంపిణీ చేస్తామని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రకటించారు. పేదల భూములను రేవంత్‌రెడ్డి లాక్కుంటే.. చూస్తు ఊరుకోమని హెచ్చరించారు. మంగళవారం హైదరాబాద్‌లోని బంజారాహిల్స్.. టీఆరఎస్ కార్యాలయంలో కవిత విడియాతో మాట్లాడారు. బీసీలకు పెద్దపీట వేస్తామని చెప్పినా.. ఆచరణలో మాత్రం సామాజిక న్యాయం ఎందుకు కనిపించడం లేదని ప్రశ్నించారు. తెలంగాణ రక్షణ సేన అధికారంలోకి వస్తే రాష్ట్రంలోని భూమి లేని పేదలకు ఎకరం చొప్పున భూమి ఇచ్చేలా 'భూ లక్ష్మి పథకం' అమలు చేస్తామని ఆ పార్టీ అధినేత్రి కవిత ప్రకటించారు. రాష్ట్రంలో భూమి పంపిణీ అవసరం ఉందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి భూమి కేవలం లావాదేవీల అంశంగా కనిపించవచ్చని, అయితే పేద బీసీ, ఎస్సీ, ఎస్టీ మహిళలకు భూమి, అడవి జీవనాధారమని కవిత వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో ఏ ప్రాజెక్టు చేపట్టినా ముందుగా అసైన్డ్ భూములనే తీసుకుంటున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో సుమారు 30 వేల ఎకరాల అసైన్డ్ భూములను ప్రభుత్వం తీసుకుందని కవిత ఆరోపించారు. ముఖ్యమంత్రికి చిత్తశుద్ధి ఉంటే ఎన్నికల సమయంలో ఇచ్చిన హావి మేరకు పేదలకు అసైన్డ్ భూములపై యాజమాన్య హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు. రేవంత్‌రెడ్డి సోదరులపై కూడా కవిత తీవ్ర ఆరోపణలు చేశారు. వారి ఆధ్వర్యంలో భూ దోపిడీ జరుగుతోందని ఆరోపిస్తూ.. రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి పాలనను తీవ్రంగా విమర్శించారు. రేవంత్‌రెడ్డి, భట్టి విక్రమార్క కుటుంబ సభ్యుల ప్రభావం ప్రభుత్వంలో కొనసాగుతోందని ఆమె ఆరోపించారు. సామాజిక న్యాయం గురించి మాట్లాడుతున్న రేవంత్‌రెడ్డి.. గత 31 నెలల్లో ఆ అంశాన్ని ఎందుకు పట్టించుకోలేదని కవిత ప్రశ్నించారు. సామాజిక న్యాయం గురించి మాట్లాడే ముందు కేబినెట్‌లో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు తగిన ప్రాతినిధ్యం కల్పించాలని అన్నారు. ప్రభుత్వ సలహాదారుల నియామకాల్లోనూ బడుగు, బలహీన వర్గాలకు అన్యాయం జరుగుతోందని ఆరోపించారు. ఒకే రోజు శివధర్‌రెడ్డి, వీహెచ్‌లను సలహాదారులుగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చిందని, అయితే ఇద్దరి వేతనాల్లో తేడా ఎందుకు ఉందని ప్రశ్నించారు. ఆర్టీఐ కమిషన్‌లో ఒక్క బీసీకి కూడా అవకాశం కల్పించలేదని కవిత ఆరోపించారు. ప్రభుత్వ నియామకాల్లో సామాజిక న్యాయం పాటించడం లేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీలో అగ్రవర్ణాలకు ఒక న్యాయం, పేదలకు మరో న్యాయం కొనసాగుతోందని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కవిత సూచించారు.విజయశాంతి లాంటి ఉద్యమకారులను పక్కన పెట్టి.. మంత్రి పదవి ఇవ్వకుండా ఎమ్మెల్సీ పదవితో సరిపెట్టారని విమర్శించారు.

## పెట్టుబడిదారులకు స్వర్గధామం తెలంగాణ

**హైదరాబాద్, ఆగస్టు 18 (వార్త వేదిక సూర్య):**

తెలంగాణ రాష్ట్రం అన్ని రకాల పెట్టుబడిదారులను ప్రోత్సహించే స్వర్గధామమని, క్లీన్ ఎనర్జీ రంగానికి నిలయంగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ ధ్యేయమని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రకటించారు. హైదరాబాద్ లోని హైటెక్స్, నోవాటెల్ లో రెండు రోజుల పాటు జరగనున్న 'ఇండియా ఎనర్జీ సమ్మిట్ / ఎక్స్ పో 2026'ను మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సమ్మిట్ కు విచ్చేసిన పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులు, ఆవిష్కర్తలు మరియు సాంకేతిక నిపుణులను ఉద్దేశించి డిప్యూటీ సీఎం ప్రసంగించారు. పెట్టుబడిదారులు, ఆవిష్కర్తలు, శాస్త్రవేత్తలు, సీఈఓలు... వి అందరినీ ఆహ్వానిస్తున్నాను, రండి. తెలంగాణ అన్ని రకాల పెట్టుబడిదారులను ప్రోత్సహించే రాష్ట్రం, ఇది పెట్టుబడిదారులకు ఒక స్వర్గధామం. మన సమృద్ధిని పంచుకోవడానికి మరియు కలిసి ఎదగడానికి మిమ్మల్ని పూర్ణహృదయంతో ఆహ్వానించడానికి ఈ రాష్ట్రం సిద్ధంగా ఉంది' అని భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. ఇంధన రంగంలో మార్పు అనేది కేవలం విద్యుత్ ఉత్పత్తి మలాన్ని మార్చడం మాత్రమే కాదని, అది సమగ్ర ఆర్థిక వ్యవస్థ నిర్మాణాన్నే మార్చే విప్లవాత్మక ప్రక్రియ అని ఆయన వ్యాఖ్యానించారు. తెలంగాణను కేవలం స్వచ్ఛమైన ఇంధనాన్ని వినియోగించే రాష్ట్రంగా మాత్రమే కాకుండా, ప్రపంచ క్లీన్ ఎనర్జీ రంగానికి అవసరమైన సాంకేతికతలను తయారు చేసే ప్రధాన కేంద్రంగా నిలపాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో వేగంగా పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌ను తట్టుకుంటూనే, పర్యావరణ పరిరక్షణను సాధించేలా ప్రణాళికలు రూపొందించామని డిప్యూటీ సీఎం వివరించారు. ఇందులో భాగంగా 2030 నాటికి 20,000 మెగావాట్లు, 2035 నాటికి 26,000 మెగావాట్లకు పైగా సోలార్ విద్యుత్ సామర్థ్యాన్ని పెంచనున్నట్లు తెలిపారు. అలాగే పునరుత్పాదక ఇంధనానికి అత్యంత కీలకమైన 'విద్యుత్ నిల్వ' సామర్థ్యాన్ని కూడా భారీగా విస్తరిస్తున్నామని చెప్పారు. బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్, పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టుల ద్వారా 2030 నాటికి 3,800 మెగావాట్లు, 2035 నాటికి 8,000 మెగావాట్ల నిల్వ వ్యవస్థను అందుబాటులోకి తెస్తామన్నారు. హైదరాబాద్‌లోని ఐటీ, ఎఐ నైపుణ్యాలను ఉపయోగించి భవిష్యత్తు విద్యుత్ గ్రిడ్ ను డిజిటల్ నెట్‌వర్క్‌గా మారుస్తున్నామని ఆయన పేర్కొన్నారు. 'భారత్ ఫ్యూచర్ సిటీ'లో ఏర్పాటు చేయబోయే ఎఐ డేటా సెంటర్ కోసం ప్రత్యేకంగా 100 మెగావాట్ల పునరుత్పాదక ఇంధన ప్లాంట్‌ను అనుసంధానిస్తున్నట్లు వెల్లడించారు. వీటితో పాటు 2030 నాటికి ఏటా 4 లక్షల టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి, 2035 నాటికి 12,000 ఇV ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటు లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. సోలార్, విండ్, బ్యాటరీ ఉత్పత్తులను ఇక్కడే తయారు చేసే కంపెనీలకు మలధన సాయం, ST రీయింబర్స్‌మెంట్, విద్యుత్ సుంకం మినహాయింపులతో పాటు Tఉ‘తిఖంS ద్వారా వేగవంతమైన అనుమతులు ఇస్తున్నామని వివరించారు. ప్రభుత్వం, ప్రైవేట్ భాగస్వామ్యంతోనే ఈ ఇంధన విప్లవం సాధ్యమవుతుందని, తెలంగాణతో కలిసి నడవాలని పారిశ్రామికవేత్తలకు డిప్యూటీ సీఎం పిలుపునిచ్చారు. కార్యక్రమం అనంతరం ఏర్పాటుచేసిన వివిధ స్టాల్స్‌ను ఆయన సందర్శించారు. డిప్యూటీ సీఎం వెంట స్పెషల్ చీఫ్ సెక్రటరీ నవీన్ మిట్టల్ తదితరులు ఉన్నారు.

## ఓర్వకల్లు డ్రోన్ సిటీకి ప్రపంచవ్యాప్త గుర్తింపు

**కర్నూలు, ఆగస్టు 18 (వార్త వేదిక సూర్య):**

డ్రోన్ సిటీకి దేశంలోనే కాదు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు రానుందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడుఅన్నారు. అన్ని రంగాల్లో ఇప్పుడు డ్రోన్‌ల వినియోగం పెరిగిందని పేర్కొన్నారు. కర్నూలు సమీపంలోని ఓర్వకల్లు మండలం పాలకొలను వద్ద ఏర్పాటు చేస్తున్న డ్రోన్ సిటీలో వివిధ డ్రోన్ సంస్థలకు చెందిన సీఈవోలతో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు మంగళవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో 6 లక్షల డ్రోన్‌ల అవసరం ఉండగా.. ప్రస్తుతం 40 వేల డ్రోన్లు మాత్రమే ఉన్నాయని వివరించారు. కర్నూలు జిల్లాలో డ్రోన్ సిటీపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక దృష్టి పెట్టారని వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు విజన్ చూసి.. డ్రోన్ కంపెనీలు ముందుకు వస్తున్నాయని తెలిపారు. ఓర్వకల్లులో 600 ఎకరాల్లో డ్రోన్ సిటీ ఏర్పాటు అవుతుందని తెలిపారు. ఈ సిటీలో డ్రోన్ల తయారీ, ప్రొడక్షన్, శిక్షణ అన్ని ఉంటాయని వివరించారు. ఇక్కడ ఏర్పాటు చేసే సంస్థలకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి రాయితీలు, ప్రోత్సాహకాలు ఉంటాయని అన్నారు. డ్రోన్ శక్తిని వాటి పనితీరును ప్రధాని మోదీ గుర్తించారని చెప్పారు. మన టెక్నాలజీని ఉపయోగించి మనమే డ్రోన్ తయారు చేసి.. విదేశాలకు ఎగుమతి చేయాలని ప్రధాని మోదీ సంకల్పించారని గుర్తు చేశారు. విదేశాల నుంచి డ్రోన్ల దిగుమతిని కేంద్రం నిషేధించిందని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి గుర్తు చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో ఈ డ్రోన్ సిటీ ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. భారతదేశంలోనే తొలి అతిపెద్ద డ్రోన్ సిటీ ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. వివిధ డ్రోన్ కంపెనీలతో సమీక్ష నిర్వహించి వారి అభిప్రాయాలు తెలుసుకోంటామని తెలిపారు. 150 కంపెనీలకు చెందిన డ్రోన్ సంస్థల ప్రతినిధులతో ఈ కార్యక్రమం నిర్వహిచడం పట్ల కేంద్ర మంత్రి రామ్మోహన నాయుడు హర్షం వ్యక్తం చేశారు. ఇదిలావుంటే అసెంబ్లీలో డీఎస్సీ‘2025పై చర్చకు రావాలని మంత్రి నారా లోకేశ్ ఆహ్వానిస్తే.. వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ తప్పించుకుని తిరుగుతున్నారని రామ్మోహన నాయుడు ఎద్దేవా చేశారు. మంత్రి లోకేశ్ సవాల్ స్వీకరించి.. అసెంబ్లీలో చర్చకు రావాలని వైఎస్ జగన్‌కు ఆయన స్పష్టం చేశారు. ఓర్వకల్లులో కేంద్ర మంత్రి రామ్మోహన నాయుడు మాట్లాడుతూ.. మెగా డీఎస్సీపై అసెంబ్లీలో చర్చకు లోకేశ్ సిద్ధంగా ఉన్నారని తెలిపారు. అసెంబ్లీకి వస్తే తన కుట్ర బయట పడుతోందనే భయంతో వైఎస్ జగన్.. చర్చకు రావడం లేదన్నారు. కూటమిపై దుష్ప్రచారం చేసి.. తన ఉనికిని కాపాడుకోవాలని వైఎస్ జగన్ చూస్తున్నారని విమర్శించారు. టీచర్లను లిక్కర్ షాపుల వద్ద నిలబెట్టిన వ్యక్తి వైఎస్ జగన్ అని ఈ సందర్భంగా గుర్తు చేశారు. టీచర్లను చూస్తే వైఎస్ జగన్‌కి కోపం, కక్ష అని చెప్పారు. మెగా డీఎస్సీలో ఎలాంటి అక్రమాలు లేకుండా.. పూర్తి పారదర్శకంగా వేలాది టీచర్ల పోస్టులు భర్తీ చేశామని కేంద్ర మంత్రి వివరించారు. ఏ ప్రభుత్వం చేయని టీచర్ ఉద్యోగాలు.. తాము భర్తీ చేశామని వివరించారు. రాష్ట్రంలో పెట్టుబడులు తీసుకురావడానికి మంత్రి నారా లోకేశ్ కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. రెండేళ్లలోనే ఏపీలో ఊహించని అభివృద్ధి జరిగిందని రామ్మోహన నాయుడు తెలిపారు.

# ప్రతి నీటి చుక్కకూ లెక్క ఉండాలి

(మొదటి పేజీ తరువాయి)

నెలల్లో భారీగా వర్షాలు కురుస్తాయని, ఎగువ నుంచి పెద్దఎత్తున వరదలు వస్తాయని ముందుగానే ఊహించుకొని నీటి నిర్వహణ ప్రణాళికలు రూపొందించడం సమంజసం కాదన్నారు. ప్రస్తుతం చేతిలో ఉన్న నీరే ప్రామాణికం కావాలి... నమ్మదగిన ప్రవాహాలే అంచనాలకు ఆధారం కావాలి... వర్షపాతంపై శాస్త్రీయ విశ్లేషణేశి నిర్ణయాలకు దిక్సూచి కావాలి అని స్పష్టం చేశారు. మన విధానం సమతుల్యంగా, వివేకవంతంగా ఉండాలి. ప్రజల తాగునీటి అవసరాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రమాదంలోకి నెట్టకూడదు. అదే సమయంలో తాగునీటి అవసరాలకు మించి అందుబాటులో ఉన్న నీరు జలాశయాల్లో ఉన్నప్పుడు పంటలు ఎండిపోతుంటే చూస్తూ ఉండకూడదు. ప్రతి నీటి విడుదల నిర్ణయం వాస్తవంగా వినియోగించగల నిల్వలు, నమ్మదగిన ప్రవాహాలు, వాస్తవిక వర్షపాత అంచనాల ఆధారంగానే జరగాలని ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.ృష్ణా పరీవాహక ప్రాంతంలోని ప్రధాన జలాశయాల్లో మొత్తం 973.68 టీఎంసీల సామర్థ్యానికి గాను 746.12 టీఎంసీల నీరు ఉండి, 76.63 శాతం నిల్వలు నమోదయ్యాయని సమీక్షలో వెల్లడైంది. గోదావరి బేసిన్‌లో 306.20 టీఎంసీల సామర్థ్యానికి 208.38 టీఎంసీలు, అంటే 68.1 శాతం నీరు అందుబాటులో ఉందని అధికారులు వివరించారు. కృష్ణా నదిపై తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు ఉమ్మడి ప్రాజెక్టుగా ఉన్న నాగార్జునసాగర్‌లో ప్రస్తుతం సుమారు 164 టీఎంసీల నీటి నిల్వ ఉందని అధికారులు మంత్రికి వివరించారు. ప్రాజెక్టు స్థూల సామర్థ్యం సుమారు 312 టీఎంసీలు కాగా, ఇంకా దాదాపు 47 శాతం మేర వరద జలాలను స్వీకరించే అవకాశం ఉందని తెలిపారు. నాగార్జునసాగర్ ఎడమ కాలువ కింద నల్లగొండ, సూర్యాపేట, ఖమ్మం జిల్లాల్లో 6.4 లక్షల ఎకరాలకు పైగా ఆయకట్టు ఉన్న నేపథ్యంలో సాగునీటి అవసరాలను అత్యంత జాగ్రత్తగా అంచనా వేయాలని మంత్రి సూచించారు. అయితే జలాశయాల్లో కనిపించే స్థూల నిల్వ శాతాలను మాత్రమే చూపించి పరిస్థితి ఎంతో ఆశాజనకంగా ఉందన్న భావన కలిగించవద్దని అధికారులను మంత్రి హెచ్చరించారు. స్థూల సామర్థ్యం ఎంత? లైవ్ స్టోరేజ్ ఎంత? వాస్తవంగా వినియోగించగల నీరు ఎంత? ఇప్పటికే కేటాయించిన అవసరాలు ఎంత? వాటన్నింటినీ మినహాయించిన తర్వాత సాగునీటికి మిగిలేది ఎంత? అన్న వివరాలు ప్రతి నివేదికలో స్పష్టంగా ఉండాలని ఆదేశించారు. 2025, 2026 సంవత్సరాల నిల్వలు, ప్రవాహాలను తులనాత్మకంగా అధ్యయనం చేసి నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. కగిలిన ఖరీఫ్ కాలంలో ప్రభుత్వం ముందున్న లక్ష్యం స్పష్టమని మంత్రి పేర్కొన్నారు. నమ్మదగిన ప్రతి నీటి వనరును సద్వినియోగం చేసుకొని నిలువునా ఉన్న పంటలను కాపాడాలని, ప్రవాహాలపై అనిశ్చితి ఉన్న జలాశయాల్లో నీటిని జాగ్రత్తగా సంరక్షించాలని, రైతులకు వాస్తవ పరిస్థితులను ఎప్పటికప్పుడు పారదర్శకంగా తెలియజేయాలని ఆదేశించారు. వైరా రిజర్వాయర్ పరిస్థితిని ప్రత్యేకంగా సమీక్షించిన ఉత్తమ్ కుమార్ రెడ్డి, గోదావరి జలాలతో తిరిగి నింపుకునే అవకాశం ఉన్నప్పుడు సాగునీటి విడుదలలో జాప్యం ఎందుకు జరుగుతోందని అధికారులను ప్రశ్నించారు. సహజ ప్రవాహాలపై మాత్రమే ఆధారపడే జలాశయాల్లో నీటిని పొదుపుగా వినియోగించడం అవసరమేనని, కానీ నమ్మదగిన ప్రత్యామ్నాయ వనరుల నుంచి తిరిగి నింపుకునే అవకాశం ఉన్న చోట సాగునీటిని అనవసరంగా నిలిపివేయడం సమర్థనీయం కాదని స్పష్టం చేశారు. దేవాదుల, నిజాంసాగర్, స్వర్ణ, సదర్మట్ ఆనకట్ట, రామడుగు, బుగ్గలవాగు, రామపల్లి, పాలెంవాగు, గౌరవవరం, పోచారం, రాజీవ్ సాగర్, నెలవాయి, వట్టివాగు, నల్లవాగు, పాల్వాయి పురుషోత్తంరావు (ఎర్రవాగు), చెల్మెలవాగు (ఎన్టీఆర్ సాగర్) ప్రాజెక్టుల పరిధిలో అందుబాటులో ఉన్న నీటి పరిస్థితిని క్షుణ్ణంగా పరిశీలించి, సాగునీటి విడుదలకు అవకాశం ఉన్నచోట చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మసీ జలాలను కూడా సమర్థంగా వినియోగించి రైతులకు ప్రయోజనం చేకూర్చాలని సూచించారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పరిధిలో సాగునీటి ప్రణాళికలు జలాశయంలోని వాస్తవ నిల్వలు, వస్తున్న ప్రవాహాలకు అనుగుణంగానే ఉండాలని మంత్రి స్పష్టం చేశారు. నిజాంసాగర్, లోయర్ మానేరు డ్యామ్, సింగూరు సహా గోదావరి బేసిన్‌లోని ఇతర ప్రధాన జలాశయాల పరిస్థితిని కూడా సమగ్రంగా సమీక్షించారు. సింగూరు భద్రతకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. డ్యామ్‌కు అవసరమైన మరమ్మతులు, పటిష్టీకరణ పనులను వేగవంతం చేయాలని, తాజా నీటి నిల్వలను మరోసారి ధ్రువీకరించి సాంకేతిక సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఇంజినీర్లకు సూచించారు. శ్రీశైలం ఎడమగట్టు కాలువ (ఎసఎల్‌బీసీ) సొరంగం పనుల పురోగతిని కూడా మంత్రి సమీక్షించారు. ఇన్‌లెట్, అవుట్‌లెట్ రెండు వైపుల నుంచి తవ్వకం కొనసాగుతున్నట్లు అధికారులు వివరించారు. భౌగోళికంగా అత్యంత క్లిష్టమైన ప్రాంతాల్లో ఇంజినీర్లు నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని, భద్రత విషయంలో ఎక్కడా రాజీపడకుండా పనుల వేగాన్ని పెంచాలని మంత్రి ఆదేశించారు. జలవనరులకు సంబంధించిన అన్ని సాంకేతిక అధ్యయనాల్లో కేంద్ర జల సంఘం, భారత వాతావరణ శాఖ (ఎఓఆ) తాజా సమాచారాన్నే ప్రామాణికంగా తీసుకోవాలని ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. కాలం చెల్లిన సమాచారంపై ఆధారపడకుండా నదుల క్రాస్ సెక్షన్లను తాజా పరిస్థితులకు అనుగుణంగా నవీకరించాలని సూచించారు. రిళిలవరం ప్రాజెక్టు వల్ల తెలంగాణలో ఏర్పడే అవకాశం ఉన్న ముంపు ప్రభావంపై అధ్యయనం చేస్తున్న ఐఐటీ నిపుణులతో త్వరితగతిన తదుపరి సంప్రదింపులు జరపాలని మంత్రి ఆదేశించారు. తెలంగాణ భూభాగంలో ఎంతమేర వరద ప్రభావం లేదా ముంపు ఏర్పడే అవకాశం ఉందన్న అంశంపై శాస్త్రీయమైన, తిరుగులేని సాంకేతిక ఆధారాలను సిద్ధం చేయాలని సూచించారు. అవసరమైన రక్షణ చర్యలను కేంద్రం నుంచి కోరేందుకు ఈ అధ్యయనం తెలంగాణకు బలమైన ఆధారంగా నిలవాలని పేర్కొన్నారు. అంతర్రాష్ట్ర జల వివాదాలపై కూడా మంత్రి విస్తృతంగా సమీక్షించారు. ట్రిబ్యునల్‌లో కొనసాగుతున్న విచారణలు, సుప్రీంకోర్టులోని కేసులు, కృష్ణా జలాల నిర్వహణ, విద్యుత్ ఉత్పత్తి, కృష్ణా నదీ యాజమాన్య బోర్డు పరిధి తదితర అంశాలపై ఇంజినీరింగ్, న్యాయ విభాగాల అధికారులు సమన్వయంతో సంక్షిప్తమైనా సమగ్రమైన నోట్ సిద్ధం చేయాలని ఆదేశించారు.



# రంగారెడ్డి

# ప్రతి విద్యార్థిలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి.. ఉన్నత శిఖరాలకు చేర్చడమే విద్యాశాఖ లక్ష్యం

**- విద్యార్థుల చదువుతో పాటు ఆలోచనా శక్తి, ప్రతిభ, సృజనాత్మకతను పెంపొందించాలి**

**- మైలార్‌దేవ్‌పల్లి పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసిన డీఈఓ వెంకటేశ్వర్లు**





రాజేంద్రనగర్, ఆగస్టు 18 ( వార్త వేదిక సూర్య ) : మైలార్‌దేవ్‌పల్లి పరిధిలోని పీఎస్ మైలార్‌దేవ్‌పల్లి, జడ్పీహెచ్ఎస్ మైలార్‌దేవ్‌పల్లి పాఠశాలలను జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు ఆకస్మికంగా సందర్శించి విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు, పాఠశాల నిర్వహణ, బోధనా విధానాలను పరిశీలించారు. ఈ సందర్భంగా 5వ తరగతి విద్యార్థులతో స్వయంగా పాఠాలు చెప్పించి, గణిత సమస్యలను చేయించారు. విద్యార్థులు చురుకుగా స్పందించడంపై అభినందించారు. చదువులో వెనుకబడిన విద్యార్థులను ప్రత్యేకంగా గుర్తించి, టీచర్ సపోర్టెడ్ గ్రూపుల ద్వారా వారికి మరింత శ్రద్ధ, సహకారం అందించి మెరుగైన ఫలితాలు సాధించేలా కృషి చేయాలని సూచించారు. ఒక్క విద్యార్థి కూడా చదువులో వెనుకబడకూడదు.. ప్రతి విద్యార్థిలోని ప్రతిభను గుర్తించి ప్రోత్సహించి నప్పుడే వారి భవిష్యత్తు బంగారుమయం అవుతుంది" అని డీఈఓ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఉన్నత పాఠశాలలో హిందీ, సోషల్ తరగతులను పరిశీలించిన డీఈఓ, విద్యార్థులు కేవలం పాఠ్యపుస్తక జ్ఞానానికే పరిమితం కాకుండా చదవడం, రాయడం, అర్థం చేసుకోవడం, ఆలోచించడం వంటి అన్ని నైపుణ్యాలను పెంపొం దించుకోవాలని సూచించారు. మైలార్‌దేవ్‌పల్లి పాఠశాలలో విద్యార్థుల ప్రతిభను పరిశీలించిన డీఈఓకు పలువురు విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించారు. ఓ విద్యార్థిని ఏకంగా వంద పద్యాలను చక్కగా చెప్పి ఆకట్టుకుంది. మరో విద్యార్థిని కెమిస్ట్రీలోని మూలకాల వర్గీకరణ పట్టికను మొదటి నుంచి చివరి వరకు స్పష్టంగా వివరించింది. అలాగే 6వ తరగతి విద్యార్థిని చక్కని కథను వినిపించింది.

విద్యార్థుల ప్రతిభ, ఆలోచనా విధానం, చదువుపై ఉన్న ఆసక్తిని చూసిన డీఈఓ వెంకటేశ్వర్లు వారిని అభినందించి, ఇప్పుడున్న ప్రతిభను మరింత పెంచుకుంటూ భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలి అని ప్రోత్సహించారు. పాఠశాల పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని ప్రధానోపా ధ్యాయులకు సూచించారు. విద్యార్థులకు ఆహ్లాదకరమైన, ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించడం ద్వారా వారి చదువుపై ఆసక్తిని మరింత పెంచాలని పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని, ప్రతి విద్యార్థిని తన సొంత బిడ్డగా భావించి ప్రత్యేక శ్రద్ధతో బోధిస్తే అద్భుతమైన ఫలితాలు సాధించవచ్చని డీఈఓ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శంకర్, ప్రధానోపా ధ్యాయుడు చంద్రశేఖర్ రెడ్డి, జవహర్‌లాల్ ప్రైమరీ ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## ఎస్సి, ఎస్టి, బిసి జాయింట్ సెక్రెటరీగా రవి నాయక్ నియామకం

సికింద్రాబాద్, ఆగస్టు 18(వార్త వేదిక సూర్య)

ఎస్సి, ఎస్టి, బిసి మైనారిటీ సెల్ సికింద్రాబాద్ అధ్యక్షులు మంద జగన్ ఆధ్వర్యంలో తార్నాకకు చెందిన రవి నాయక్ను సెల్ జాయింట్ సెక్రటరీగా నియమించారు. ఈ సందర్భంగా మంద జగన్ మాట్లాడుతూ ఎస్సి, ఎస్టి, బిసి మైనారిటీ వర్గాల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ, ఆయా వర్గాల సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. తన పై నమ్మకం ఉంచి జాయింట్ సెక్రెటరీ గా బాధ్యతలు అప్పగించిన మంద జగన్ కు నూతనంగా నియమితులైన రవి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతకింది మల్లేష్, ప్రధాన కార్యదర్శి గుండెల్లి మధుకర్, ఉండిటి సచిన్, వైస్ ప్రెసిడెంట్ జానకిరామ్, ఎండి మస్తాన్ బాబా, చిలం సాయి యాదవ్, జింకల మల్లేష్, ఎండి. అక్బర్, జింకల మల్లేష్, అమర్ బాన్సొడే, ఎం.డి. కాజా పాషా తదితరులు పాల్గొన్నారు.

## మధురానగర్‌లో పర్యటించి డ్రైనేజీ సమస్యను పరిశీలించిన మాజీ కార్పొరేటర్ - డాక్టర్ హేమ సామల

సికింద్రాబాద్, ఆగస్టు 18(వార్త వేదిక సూర్య)



మధురానగర్‌లోని బంగారు మైసమ్మ ఆలయం సమీపంలో డ్రైనేజీ ఓవర్‌ఫ్లో సమస్య తీవ్రంగా ఉందని స్థానికులు మాజీ కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల దృష్టికి తీసుకువచ్చారు. దీంతో ఆమె మధురానగర్‌లో పర్యటించి డ్రైనేజీ సమస్యను పరిశీలించారు. డ్రైనేజీ ఓవర్‌ఫ్లో కారణంగా స్థానికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జలమండలి అధికారులతో మాట్లాడి సమస్యకు గల కారణాలను గుర్తించి, వెంటనే చర్యలు తీసుకుని డ్రైనేజీ సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని డ్రైనేజీ వ్యవస్థపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఎక్కడైనా మట్టి, చెత్త పూడిక ఏర్పడితే ఎప్పటికప్పుడు పూడికతీత పనులు చేపట్టాలని అధికారులకు సూచించారు. డ్రైనేజీ ఓవర్‌ఫ్లో కారణంగా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజలు ఎదుర్కొంటున్న స్థానిక సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని డా. సామల హేమ తెలిపారు. ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ సలీమ్ బిఆర్ఎస్ నాయకులు శైలేందర్ తదితరులు పాల్గొన్నారు

## గురుకుల కళాశాల హాస్టల్ నుంచి జూనియర్ విద్యార్థి అదృశ్యం

**మహేశ్వరం పోలీసులకు ఫిర్యాదు, గాలింపు చర్యలు**

మహేశ్వరం, ఆగస్టు 18 వార్త వేదిక సూర్య



మహేశ్వరం గేట్‌లోని మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల హాస్టల్ నుంచి జూనియర్ ఇంటర్మీడియట్ విద్యార్థి అదృశ్యమైన ఘటన కలకలం రేపింది.

16వ తేదీ రాత్రి నుంచి ఆచూకీ లేదు

అదృశ్యమైన విద్యార్థి కుమ్మరి చరణ్ తేజ, వయసు 17. జూనియర్ ఇంటర్ ఎంపీసీ చదువుతున్నాడు. కొత్తూరు మండలం మల్లాపూర్ గ్రామానికి చెందిన దివంగత కుమ్మరి సుభాష్ కుమారుడు. తల్లిదండ్రులు లేకపోవడంతో మేనమామ కె. శైలా సంరక్షణలో ఉంటున్నాడు.

జూన్ 2026 నుంచి మహేశ్వరం గేట్‌లోని గురుకుల కళాశాలలో చదువుతూ హాస్టల్‌లో ఉంటున్నాడు.

16వ తేదీ రాత్రి 10:30 గంటలకు రాత్రి విధుల్లో ఉన్న ఉపాధ్యాయులు హాజరు తీసుకున్న సమయంలో చరణ్ తేజ హాస్టల్‌లో ఉన్నాడు. అర్ధరాత్రి తోటి విద్యార్థులు వాష్‌రూమ్‌కు వెళ్లి తిరిగి వచ్చేసరికి అతడు గదిలో కనిపించలేదు. తొలుత వాష్‌రూమ్‌కు వెళ్లి ఉంటాడని భావించినప్పటికీ తెల్లవారుజాము వరకు తిరిగి రాకపోవడంతో హాస్టల్, పరిసర ప్రాంతాల్లో గాలించారు. ఆచూకీ లభించలేదు.

పోలీసుల ఫిర్యాదు, దర్యాప్తు

ఈ విషయాన్ని వెంటనే హౌస్ మాస్టర్‌తో పాటు విద్యార్థి మేనమామకు సమాచారం అందించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ చంద్రకళ మహేశ్వరం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

కేసు నమోదు చేసిన పోలీసులు చరణ్ తేజ ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. హాస్టల్, పరిసర ప్రాంతాల్లోని సీసీ కెమెరా ఫుటేజీలను పరిశీలిస్తున్నారు. విద్యార్థి ఆచూకీ తెలిసిన వారు వెంటనే మహేశ్వరం పోలీసులకు సమాచారం అందించాలని అధికారులు కోరారు.

# 22-ఏ రద్దు చేయాలి



**ప్రజల భూములపై ఈ 'నిషేధం' ఎందుకు?**

**సామాన్యుడి ఆస్తికి సంకెళ్లు.. దళారులకు దారులు! 22-ఏ పేరుతో వేధింపులు: గుజ్జ సత్యం**

రాజేంద్రనగర్, ఆగస్టు 18 ( వార్త వేదిక సూర్య ) : భూముల రక్షణ కోసం ఉద్దేశించిన 22-ఏ నిబంధనను సామాన్యుల ఆస్తులపై ఆంక్షగా మార్చడం సరికాదని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం అన్నారు. ప్రభుత్వ భూములు, చెరువులు, వక్ఫ్, దేవాదాయ, అటవీ తదితర రక్షిత భూములను కాపాడటం ప్రభుత్వ బాధ్యతేనని, అయితే దశాబ్దాల క్రితం చట్టబద్ధంగా కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేసుకున్న ప్రజల ప్లాట్లు, ఇళ్లు, పట్టా భూములు 22-ఏ నిషేధిత జాబితాలోకి చేరడం ఆందోళనకరమని పేర్కొన్నారు. 22-ఏ పేరుతో సామాన్య ప్రజలను కార్యాలయాల చుట్టూ తిప్పకుండా, తప్పుగా నిషేధిత జాబితాలో చేర్చిన భూములను నిర్ణీత గడువులో తొలగించే పారదర్శక విధానం తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు. నిషేధిత జాబితాలో చేరితే కష్టాల పరంపర ఒక సామాన్యుడి భూమి 22-ఏ జాబితాలో చేరిన వెంటనే సమస్యలు మొదలవుతున్నాయని గుజ్జ సత్యం అన్నారు. పిల్లల చదువులు, పెళ్లిళ్లు, వైద్యం లేదా వ్యాపార అవసరాల కోసం జీవితకాలం సంపాదించిన ఆస్తిని విక్రయించాలనుకున్నప్పుడు రిజిస్ట్రేషన్ నిలిచిపోవడంతో కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. సమస్య పరిష్కారం కోసం తహసీల్దార్ కార్యాలయం, కలెక్టరేట్, సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తోందని, ఒక్కో కార్యాలయంలో ఒక్కో కారణం చెబుతూ ఫైళ్లు ఆలస్యమవుతున్నాయని ఆరోపించారు. ఫైల్ ఎక్కడ ఉంది, ఎవరి వద్ద ఉంది, ఎప్పుడు పరిష్కరిస్తారు అనే సమాచారం ప్రజలకు ఆన్‌లైన్‌లోనే అందుబాటులో ఉండాలని కోరారు.

దళారులకు అవకాశం ఇవ్వొద్దు అధికారుల చుట్టూ తిరిగి విసిగిపోయిన బాధితుల బలహీనతను రియల్ ఎస్టేట్ దళారులు సొమ్ము చేసుకునే ప్రమాదం ఉందని గుజ్జ సత్యం హెచ్చరించారు. 22-ఏలో ఉన్న భూమిని మార్కెట్ విలువ కంటే తక్కువకు విక్రయించేలా ఒత్తిడి చేసే పరిస్థితులు ఏర్పడితే అది సామాన్యుడి ఆస్తి హక్కులకు తీవ్ర నష్టం కలిగిస్తుందని అన్నారు.

అదే సమయంలో 22-ఏ సమస్యల పరిష్కారం పేరుతో నిషేధిత జాబితాను విచక్షణారహితంగా సడలిస్తే ప్రభుత్వ భూములు, చెరువులు, కుంటలు, వక్ఫ్, దేవాదాయ, అటవీ భూములకు కూడా ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

చట్టం ఉద్దేశం మంచిదే.. అమలులోనే సమస్య

ప్రభుత్వ, ప్రజా ప్రయోజన భూములను అక్రమ బదలాయింపుల నుంచి కాపాడటమే 22-ఏ ఉద్దేశమైతే, అమలు విధానంలో పారదర్శకత అవసరమని గుజ్జ సత్యం అన్నారు. ఒక భూమిని నిషేధిత జాబితాలో చేర్చే ముందు సంబంధిత యజమానికి సమాచారం ఇవ్వాలని, పాత రిజిస్ట్రేషన్ పత్రాలు, రెవెన్యూ రికార్డులు, పట్టాదారు పాస్‌బుక్‌లు, పహాణీలు, పన్నుల చెల్లింపులు, కోర్టు ఉత్తర్వులు తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించాలని డిమాండ్ చేశారు. చేర్చడం సులభం.. తొలగించడం ఎందుకు కష్టం?" అని ప్రశ్నించిన ఆయన, భూమిని 22-ఏలో చేర్చడానికి గల కారణం, ఆధారాలు, సంబంధిత నివేదికలు, యజమాని అభ్యంతరాలు, పరిశీలన వివరాలు అన్నీ డిజిటల్ రికార్డులో ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. భూ భారతి రికార్డుల్లో పూర్తి పారదర్శకత భూ భారతి వంటి డిజిటల్ భూ రికార్డు వ్యవస్థలో ప్రతి సర్వే నంబర్‌కు సంబంధించిన వివరాలను ప్రజలకు స్పష్టంగా అందుబాటులోకి తేవాలని గుజ్జ సత్యం అన్నారు. భూమిని ఎప్పుడు, ఎందుకు నిషేధిత జాబితాలో చేర్చారు? ఎవరి నివేదిక ఆధారంగా చేర్చారు? యజమాని ఎప్పుడు అభ్యంతరం తెలిపాడు? ఎవరు పరిశీలించారు? ఎప్పుడు తొలగించారు? అనే వివరాలకు డిజిటల్ ట్రైల్ ఉండాలని కోరారు. రికార్డుల్లో తప్పులు జరిగితే అందుకు బాధ్యత వహించే అధికారులను కూడా గుర్తించే విధానం ఉండాలని అన్నారు. తక్షణమే సమగ్ర సమీక్ష చేపట్టాలి : జిల్లాల వారీగా 22-ఏ భూములపై ప్రత్యేక ఆడిట్ నిర్వహించాలని, తప్పుగా నిషేధిత జాబితాలో చేర్చిన భూములను నిర్ణీత గడువులో తొలగించాలని గుజ్జ సత్యం డిమాండ్ చేశారు. నిజంగా ప్రభుత్వ లేదా రక్షిత భూములైతే వాటిని కఠినంగా కాపాడాలని స్పష్టం చేశారు. భూములను కాపాడటం ప్రభుత్వ బాధ్యతే.. కానీ ఆ పేరుతో ప్రజల ఆస్తి హక్కులను హరించే అధికారం ఎవరికీ లేదు. ప్రజల భూములకు భద్రత, రికార్డులకు పారదర్శకత, అధికారులకు జవాబుదారీతనం కల్పించాలి. 22-ఏ పేరుతో సామాన్యుడిని కార్యాలయాల చుట్టూ తిప్పే విధానానికి స్వస్తి పలికి, ప్రజలకు అనుకూలమైన కొత్త పారదర్శక విధానాన్ని తీసుకురావాలి అని గుజ్జ సత్యం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



## సంచార పశువైద్య అంబులెన్స్ 1962ను ఆకస్మిక తనిఖీ

**రైతులకు అత్యవసర సేవలు అందించడంలో తక్షణమే స్పందించాలి: హరి**

మహేశ్వరం ఆగస్టు 18 వార్త వేదిక సూర్య


మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలోని సంచార పశువైద్యశాల అంబులెన్స్ 1962 సేవలను అంబులెన్స్ నిర్మాణాధికారి హరి ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంబులెన్స్‌లో ఉన్న వైద్య పరికరాలు, మందులు, రికార్డులు సిబ్బంది పనితీరును ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు.

**అత్యవసర సేవల్లో జాప్యం వద్దు**

అత్యవసర సమయంలో పశువులకు చికిత్స అవసరమైనప్పుడు, పశువులను ఆస్పత్రికి తరలించలేని స్థితిలో రైతులు 1962కు ఫోన్ చేసిన వెంటనే అంబులెన్స్ సిబ్బంది స్పందించి చికిత్స అందించే విధానాన్ని స్వయంగా పరిశీలించారు. పశువులకు అస్వస్థత ఏర్పడినప్పుడు సిబ్బంది వెంటనే స్పందించి రైతులకు అందుబాటులో ఉండాలని హరి సూచించారు. 1962 సంచార పశువైద్య సేవలను రైతులకు మరింత చేరువ చేసేందుకు కృషి చేయాలని ఆదేశించారు. ఈ తనిఖీలో అంబులెన్స్ సిబ్బంది సాయికిరణ్, యాదయ్య, వెంకటేష్ పాల్గొన్నారు.

## పోలీస్ ఎక్సలెన్సీ అవార్డు గ్రహీత పి. కృష్ణమూర్తికి ఘన సన్మానం

రాజేంద్రనగర్, ఆగస్టు 18 ( వార్త వేదిక సూర్య ) :



80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందించే పోలీస్ ఎక్సలెన్సీ అవార్డును రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అందుకున్న అడిషనల్ డీజీపీ, ఈగల్ ఫోర్స్ పి. కృష్ణమూర్తికి వెస్ట్ జోన్ మెడికల్ షాప్స్ అసోసియేషన్ ప్రతినిధులు వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా అసోసియేషన్ ఈసీ సభ్యులు అంబటి శ్రీనివాస్, అరవింద్ శర్మ, విజయ్, మురళి, ముఖేష్ శర్మ తదితరులు పి. కృష్ణమూర్తిని శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. పోలీస్ శాఖలో విశిష్ట సేవలకు గుర్తింపుగా ప్రతిష్ఠాత్మక పోలీస్ ఎక్సలెన్సీ అవార్డు అందుకోవడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తున్న సీపీఐ



**- ప్రజా, ఉద్యోగ, కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకు ప్రజలు ఐక్యంగా ఉద్యమించాలి: పాలమాకుల జంగయ్య**

రాజేంద్రనగర్, ఆగస్టు 18 ( వార్త వేదిక సూర్య ) : కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా, ఉద్యోగ, కార్మిక వ్యతిరేక విధానాలను భారత కమ్యూనిస్టు పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని పార్టీ జాతీయ సమితి సభ్యుడు పాలమాకుల జంగయ్య అన్నారు. ప్రజా సమస్యలపై ప్రజలను చైతన్యపరచడం, ప్రభుత్వాల విధానాలను ప్రజలకు వివరించడమే లక్ష్యంగా చేపట్టిన రంగారెడ్డి జిల్లా ప్రజా చైతన్య యాత్ర రాజేంద్రనగర్ మండల కేంద్రానికి చేరుకుంది. రాజేంద్రనగర్ చౌరస్తాలోని అంబేద్కర్ కూడలిలో భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన సభకు మండల కార్యదర్శి కన్యగారి నర్సింహారెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పాలమాకుల జంగయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరిస్తూ ఉద్యోగ, కార్మిక హక్కులను హరిస్తోందని విమర్శించారు. ప్రజలపై భారాలు మోపే విధానాలను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజా చైతన్య బస్సు యాత్రలో పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందోజు రవీంద్రచారి, తెలంగాణ రాష్ట్ర నియంత్రణ కమిషన్ సభ్యులు పుస్తకాల నర్సింగ్‌రావు, పానుగంటి పర్వతాలు, బుద్ధుల జంగయ్య, టి. రామకృష్ణ, ఎం. ప్రభులింగం, శ్రీదేవి, దత్తు నాయక్, విద్యార్థి నాయకులు గార క్రాంతి, ఎస్. వంశీ, వర్ధన్‌రెడ్డి, సుధాకర్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.ఏ. రియాజ్, శేరిలింగంపల్లి నియోజకవర్గ కార్యదర్శి చందు యాదవ్, బాలాపూర్ మండల కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు జే. ఆనంద్‌గౌడ్ పాల్గొన్నారు. భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షురాలు, పార్టీ జిల్లా కౌన్సిల్ సభ్యురాలు కన్యగారి లక్ష్మి, రాజేంద్రనగర్ మండల సహాయ కార్యదర్శి జె. విజయానంద్‌గౌడ్, కార్యాలయ కార్యదర్శి జి. సత్యం, మహిళా సమాఖ్య మండల అధ్యక్షురాలు మునేశ్వరి, మండల శాఖ కార్యదర్శి జె. సదానంద్‌గౌడ్, సి.హెచ్. నర్సిరెడ్డి, పాండు, కృష్ణ, శ్రీరాములు, కె. వాణి, అఖిల భారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎం.డి. సలీం, భవన నిర్మాణ కార్మిక నాయకులు శ్రీనివాస్, జంగయ్య, కె. నాగార్జునచారి, మండల కార్యవర్గ సభ్యులు మౌనిక, జ్యోతి, బుజ్జి, పద్మ, శాలిని, కైలాసమ్మ, జిల్లాని గంగారం, యువజన నాయకులు రాణి ప్రభాకర్, ప్రజానాట్యమండలి కళాకారులు ఁలు పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్నకు ఘన నివాళులు అర్పించిన డిసిసి అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి

సంగారెడ్డి, వార్తా వేదిక సూర్య ప్రతినిధి ఆగస్టు 18:

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని పురస్కరించుకుని సంగారెడ్డి డీసీసీ అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంగారెడ్డి పట్టణంలోని కలెక్టరేట్ ఎదురుగా ఉన్న సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాల వేసి ఆయనను స్మరించుకున్నారు. గౌడ సంఘం నాయకులు నిర్మలా జగ్గారెడ్డి ని శాలువా తో సత్కరించారు. ఈ సందర్భంగా నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ధైర్యసాహసాలకు, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన పోరాటానికి చరిత్రలో ప్రత్యేక స్థానం ఉందన్నారు. అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన మహనీయుడు పాపన్న గౌడ్ అని కొనియాడారు. సమాజంలో సమానత్వం, ఆత్మగౌరవం, సామాజిక న్యాయం కోసం ఆయన చూపిన మార్గం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. పాపన్న గౌడ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఆయన జీవిత చరిత్రను, పోరాట స్ఫూర్తిని యువతకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోపాజీ అనంత్ కిషన్ , మున్సిప ల్ చైర్మెన్ కూన వనితా సంతోష్, టౌన్ ప్రెసిడెంట్ కిరణ్ గౌడ్, కూన సంతోష్ కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, గౌడ సంఘం నాయకులు తదితరులు పాల్గొని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్‌కు ఘన నివాళులు అర్పించారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

సంపుటి : 2
సంచిక : 91

బుధవారం
19 ఆగస్టు 2026

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను సీపీఐ తీవ్రంగా వ్యతిరేకిస్తుంది

### - సీపీఐ జాతీయ సమితి సభ్యులు పాలమాకుల జంగయ్య




**రాజేంద్రనగర్, ఆగస్టు 18 ( వార్త వేదిక సూర్య ) :**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా, ఉద్యోగ, కార్మిక వ్యతిరేక విధానాలను సీపీఐ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని సీపీఐ జాతీయ సమితి సభ్యులు పాలమాకుల జంగయ్య అన్నారు. సీపీఐ జాతీయ పార్టీ పిలుపులో భాగంగా రంగారెడ్డి జిల్లాలో చేపట్టిన ఐదు రోజుల ప్రజా చైతన్య బస్సు యాత్రలో భాగంగా రాజేంద్రనగర్ మండల కేంద్రానికి యాత్ర చేరుకుంది. రాజేంద్రనగర్ చౌరస్తాలోని అంబేద్కర్ కూడలిలో సీపీఐ మండల కార్యదర్శి కన్యగారి నర్సింహారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన బహిరంగ సభలో జంగయ్య మాట్లాడారు... ఈ సందర్భంగా జంగయ్య మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రైతులు, యువత, విద్యార్థులు, కార్మికులు, పేదల సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందని విమర్శించారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తామని ఇచ్చిన హామీలు అమలు కాలేదని, వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటోందని అన్నారు. రైతుల సమస్యలను పరిష్కరించడంతో పాటు రైతుల ఆత్మహత్యలను అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం సమర్థవంతమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

**ఉద్యోగాల హామీ అమలు చేయాలి :**

దేశంలోని నిరుద్యోగ యువతకు ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని కేంద్ర ప్రభుత్వం నిలబెట్టుకోలేదని జంగయ్య విమర్శించారు. చదువుకున్న యువత ఉద్యోగాల కోసం సంవత్సరాల తరబడి ఎదురు చూస్తున్నారని, నిరుద్యోగ సమస్య రోజురోజుకూ తీవ్రతరం అవుతోందని అన్నారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. పోటీ పరీక్షల్లో అవకతవకలు, ప్రశ్నపత్రాల లీకేజీల వల్ల విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

**ప్రజా ఆస్తుల ప్రైవేటీకరణ ఆపాలి :**

తెలంగాణలోనూ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగాలని జంగయ్య అన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. పెన్షన్ల పెంపు, రైతుల సమస్యల పరిష్కారం, యువతకు ఉద్యోగాలు, మహిళలకు ఇచ్చిన హామీల అమలుపై ప్రభుత్వం స్పష్టమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతికి అడ్డుకట్ట వేసి ప్రజలకు పారదర్శకమైన పాలన అందించాలని అన్నారు. సమస్యల పరిష్కారం కోసం ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి లేకుండా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు.

**భూసేకరణలో రైతులకు నష్టం కలగకూడదు :**

రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో భూసేకరణ, భూముల సమస్యల విషయంలో రైతులకు నష్టం కలగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని జంగయ్య కోరారు. రైతుల హక్కులకు భంగం కలిగించే విధానాలను సీపీఐ ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించదని స్పష్టం చేశారు.

**మతం, కులం పేరుతో విభజన రాజకీయాలు వద్దు :**

మతం, కులం పేరుతో ప్రజల మధ్య విభజన సృష్టిస్తూ అసలు ప్రజా సమస్యలను పక్కదారి పట్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని జంగయ్య విమర్శించారు. ఉద్యోగాలు, ఉపాధి, విద్య, వైద్యం, రైతుల సమస్యలు, ధరల పెరుగుదల వంటి అంశాలపై రాజకీయ పార్టీలు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. దేశంలో ప్రజాస్వామ్య విలువలు, రాజ్యాంగ వ్యవస్థలను కాపాడేందుకు ప్రజాస్వామ్య శక్తులు ఐక్యంగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతిపక్షాల గొంతును అణచివేయడం, ప్రజా ఉద్యమాలను అడ్డుకోవడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదని పేర్కొన్నారు.

**ఆగస్టు 21న భారీ బహిరంగ సభ :**

ఆగస్టు 21న అబ్దుల్లాపూర్‌మెట్ భూపోరాట కేంద్రంలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని జంగయ్య పిలుపునిచ్చారు. జిల్లా వ్యాప్తంగా రైతులు, కార్మికులు, కర్షకులు, కూలీలు, విద్యార్థులు, యువత, ప్రజాసంఘాల నాయకులు, సీపీఐ శ్రేణులు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడంతో పాటు ప్రజా సమస్యలపై అవగాహన కల్పించేందుకు ఐదు రోజుల బస్సు యాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి మండలం, గ్రామంలో యాత్రకు ప్రజల మద్దతు లభించేలా పార్టీ శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. సీపీఐ ప్రజల పక్షాన నిలబడి రైతులు, కార్మికులు, యువత, విద్యార్థులు, పేదల హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం పోరాడు తుందని జంగయ్య స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో ప్రజా చైతన్య బస్సు యాత్రలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందోజు రవీంద్రచారి, తెలంగాణ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు పుస్తకాల నర్సింగ్‌రావు, పానుగంటి పర్వతాలు, బుద్ధుల జంగయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం. ప్రభులింగం, ఎం.ఏ. రియాజ్, శ్రీదేవి, దత్తునాయక్, విద్యార్థి నాయకులు గార క్రాంతి, ఎస్. వంశీ, వర్ధన్‌రెడ్డి, సుధాకర్, జిల్లా కౌన్సిల్ సభ్యులు జే. ఆనంద్‌గౌడ్, భారత జాతీయ మహిళా సమైక్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు కన్యగారి లక్ష్మి, రాజేంద్రనగర్ మండల సహాయ కార్యదర్శి జె. విజయానంద్‌గౌడ్, కార్యాలయ కార్యదర్శి జి. సత్యం, మహిళా సమాఖ్య మండల అధ్యక్షురాలు మునేశ్వరి, శాఖ కార్యదర్శి జె. సదానంద్‌గౌడ్, సీహెచ్. నర్సిరెడ్డి, మనోజ్‌కుమార్, పాండు, కృష్ణ, శ్రీరాములు, శ్రీనివాస్, జంగయ్య, వాణి, మౌనిక, జ్యోతి, బుజ్జి, పద్మ, కైలాసమ్మ, జిల్లాని గంగారం, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



# నల్లగొండ



## మైలార్‌దేవ్‌పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అదనపు కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

### వైద్య సేవల నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశం

**రాజేంద్రనగర్, ఆగస్టు 18 ( వార్త వేదిక సూర్య ) :**

మైలార్‌దేవ్‌పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్ కిరణ్మయి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డాక్టర్ స్వర్ణ కుమారి పాల్గొని .ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ వైద్య కేంద్రంలోని వైద్య సేవలు, రోగుల నమోదు, సిబ్బంది హాజరు, మందుల లభ్యత, ప్రయోగశాల సేవలు, పారిశుద్ధ్యం, రికార్డుల నిర్వహణ తదితర అంశాలను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని సిబ్బందికి సూచించారు.ప్రభుత్వం అందిస్తున్న ఉచిత వైద్య సేవలు, మందులు, వివిధ ఆరోగ్య కార్యక్రమాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రోగులతో మర్యాదగా వ్యవహరిస్తూ, వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పారిశుద్ధ్యం, వైద్య వ్యర్థాల నిర్వహణ, అవసరమైన మందుల నిల్వ వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డాక్టర్ స్వర్ణ కుమారి మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో వైద్య సేవల నాణ్యతను నిరంతరం పర్య వేక్షిస్తున్నామని తెలిపారు. ప్రజలకు అందు బాటులో ఉండేలా వైద్య సిబ్బంది సమర్థవంతమైన సేవలు అందించాలని సూచించారు.ఈ ఆకస్మిక తనిఖీలో వైద్యులు, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## కిస్మత్‌పూర్‌లో రోడ్డు ప్రమాదం.. ఇంకెన్ని ప్రాణాలు పోవాలి?

### - సాఫ్ట్‌వేర్ ఉద్యోగి మృతి.. కుమారుడికి తీవ్ర గాయాలు


**రాజేంద్రనగర్, ఆగస్టు 18 ( వార్త వేదిక సూర్య ) :**

కిస్మత్‌పూర్‌లో జరిగిన విషాదకర రోడ్డు ప్రమాదంలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి అక్కడికక్కడే మృతి చెందగా, ఆయన కుమారుడు తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ ఘటనపై స్థానికులు తీవ్ర ఆవేదన, ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రమాద ఘటనపై బీఆర్ఎస్ నాయకుడు ప్రేమకుమార్ గౌడ్ తీవ్రంగా స్పందించారు. కిస్మత్‌పూర్‌లో రహదారి సమస్యలు, 100 అడుగుల రోడ్డు నిర్మాణంలో జరుగుతున్న జాప్యంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల ప్రాణాలు పోతున్నా అధికారులు ఎందుకు స్పందించడం లేదు? ఇంకెన్ని ప్రాణాలు పోతే అధికారులు మేల్కొంటారు? అని ప్రేమకుమార్ గౌడ్ ప్రశ్నించారు. 100 అడుగుల రోడ్డు నిర్మాణ పనులను వెంటనే వేగవంతం చేసి, ప్రమాదాలకు కారణ మవుతున్న ప్రాంతాల్లో తక్షణ భద్రతా చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజల ప్రాణాలకు విలువనిచ్చి అధికారులు ఇకనైనా నిర్లక్ష్యాన్ని వీడి చర్యలు తీసుకోవాలని కోరారు.

## పేద విద్యార్థిని భార్గవికి అండగా రామకృష్ణారెడ్డి

### ఉన్నత విద్యకు ఆర్థిక సహాయం అందజేత

**రాజేంద్రనగర్, ఆగస్టు 18 ( వార్త వేదిక సూర్య ) :**



ఆర్థిక ఇబ్బందులతో ఉన్న పేద విద్యార్థిని ఉన్నత విద్యకు మణికొండ మున్సిపాలిటీ మాజీ ఫ్లోర్ లీడర్ రామకృష్ణారెడ్డి అండగా నిలిచారు. కాలేజీ ఫీజు చెల్లించేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఇంజనీరింగ్ విద్యార్థిని భార్గవికి ఆర్థిక సహాయం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు.

మణికొండ జిల్లా పరిషత్ పాఠశాలలో పదో తరగతి విద్యను పూర్తి చేసిన భార్గవి ప్రస్తుతం ఇంజనీరింగ్ మూడో సంవత్సరం చదువుతోంది. కుటుంబ ఆర్థిక పరిస్థితులు అనుకూలంగా లేకపోవడంతో కాలేజీ ఫీజు చెల్లించడం కష్టంగా మారింది. దీంతో తన విద్యా భ్యాసం కొనసాగించేందుకు సహాయం చేయాలని భార్గవి రామకృష్ణారెడ్డిని సంప్రదించింది.

విద్యార్థిని పరిస్థితిని తెలుసుకున్న రామకృష్ణారెడ్డి వెంటనే స్పందించి, ఆమె చదువుకు ఎలాంటి ఆటంకం కలగకుండా కాలేజీ ఫీజు నిమిత్తం ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ, ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఏ పేద విద్యార్థి ఉన్నత విద్యకు దూరం కాకూడదని, విద్యార్థుల భవిష్యత్తుకు తన వంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తానని తెలిపారు. పేద విద్యార్థులను ప్రోత్సహించడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.

# మరో ఉద్యమం తప్పదు

### - ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. బాలరాజు హెచ్చరిక




**రాజేంద్రనగర్, ఆగస్టు 18 ( వార్త వేదిక సూర్య ) :**

మున్సిపల్ కార్మికుల వేతనాలను తగ్గించే నిర్ణయా లను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించు కోవాలని, లేనిపక్షంలో కార్మిక వర్గాన్ని ఐక్యం చేసి మరో ఉద్యమానికి శ్రీకారం చుడతామని ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. బాలరాజు హెచ్చరించారు. తెలంగాణ మున్సిపల్ స్టాఫ్, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని సీడీఎంఏ కార్యాలయం ఎదుట మంగళవారం ధర్నా నిర్వహించారు. మున్సిపల్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కే. ఏసురత్నం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్. బాలరాజు హాజరై మాట్లాడారు. మున్సిపల్ సంస్థల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, అప్పటివరకు కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికుల వేతనాలను పెంచాలని కోరారు. తెలంగాణ మున్సిపల్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి మాట్లాడుతూ మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్, ఎన్ఎంఆర్ కార్మికులకు రూ.26 వేల కనీస వేతనం అమలు చేయాలని పోరాటాలు కొనసాగుతుండగా, మరోవైపు కంప్యూటర్ ఆపరేటర్లు, వర్క్ ఇన్‌స్పెక్టర్లు, డ్రైవర్లు, వాటర్ సప్లై సిబ్బంది, బిల్ కలెక్టర్లు, శానిటరీ జవాన్లు, ఇన్‌స్పెక్టర్లు, ఎన్ఎంఆర్ కార్మికుల వేతనాలను తగ్గించే నిర్ణయం సరికాదన్నారు. గతంలో జారీ చేసిన ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం మున్సిపల్ కార్మికులకు అమలవుతున్న వేతనాలను యథావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. 2021లో జారీ చేసిన ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం అన్‌స్కిల్డ్ కార్మికులకు రూ.15,600, స్కిల్డ్ కార్మికులకు రూ.19,500, హైస్కిల్డ్ కార్మికులకు రూ.22,750 వేతనాలు అమలు చేయాలని ఆదేశాలు ఉన్నాయని తెలిపారు. అనంతరం 2022 మే డే సందర్భంగా పారిశుద్ధ్య కార్మికుల వేతనాలను మరో రూ.1,000 పెంచినట్లు వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో పనిచేస్తున్న డ్రైవర్లు, వర్క్ ఇన్‌స్పెక్టర్లు, బిల్ కలెక్టర్లు, శానిటరీ జవాన్లు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, కంప్యూటర్ ఆపరేటర్ల వేతనాలను తగ్గిస్తూ ఆర్థిక శాఖ జూలై 12, 2026న జారీ చేసిన జీఓ ఆర్టీ నెం.1181ను వెంటనే ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు.

ఎన్ఎంఆర్ కార్మికులను కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ విధానంలోకి తీసుకువెళ్లి రూ.16,600 వేతనం మాత్రమే చెల్లిస్తామని అధికారులు చెబుతున్నారని, దీనివల్ల కార్మికుల్లో ఆందోళన నెలకొందన్నారు. వారికి ప్రస్తుతం అమలవుతున్న వేతనాలనే కొనసాగించాలని కోరారు. మున్సిపల్ రంగంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులకు ఇందిరమ్మ ఇళ్లు, వితంతు, వృద్ధాప్య పింఛన్లు తదితర ప్రభుత్వ సంక్షేమ పథకాలను వర్తింపజేయాలని నాయకులు డిమాండ్ చేశారు. విధి నిర్వహణలో లేదా అనారోగ్యంతో కార్మికుడు మృతి చెందినా, 60 ఏళ్లు నిండిన కార్మికుడు పదవీ విరమణ చేసినా, వారి కుటుంబంలో ఒకరికి మానవతా దృక్పథంతో ఉద్యోగం కల్పించాలని కోరారు. మరణించిన కార్మికుల దహన సంస్కారాల కోసం రూ.30 వేల ఆర్థిక సాయం, ప్రతి కార్మికుడికి ప్రభుత్వమే బీమా సౌకర్యం, పదవీ విరమణ ప్రయోజనంగా రూ.25 లక్షలు అందించాలని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించ కపోతే రాబోయే రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా కార్మికులను ఐక్యం చేసి సమ్మెకు దిగుతామని నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి. వెంకటయ్య, కమతం యాదగిరి, కాంతారావు, ఎ. ధర్మరావు, కమలమ్మ, యం. మద్దిలేటి, బి. కిషన్, కే. నర్సయ్య, ఉస్మాన్, వి. సారంగపాణి, ఎ. నారాయణ రెడ్డి, వి. హరినాథరావుతో పాటు పలువురు కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రంగారెడ్డి జిల్లాలో పాఠశాలల వివరాలపై ఆర్‌టీఐ దరఖాస్తు



**రాజేంద్రనగర్, ఆగస్టు 18 ( వార్త వేదిక సూర్య ) :**

రంగారెడ్డి జిల్లాలోని ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేట్ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు, మౌలిక వసతులు, భద్రతా ప్రమాణాలు, నిబంధనల అమలుపై ఆర్‌టీఐ హ్యూమన్ రైట్స్ యాక్టివిస్ట్ అసోసియేషన్ దృష్టి సారించింది. సమాచార హక్కు చట్టం--2005 కింద పాఠశాలలకు సంబంధించిన సమగ్ర వివరాలను వెల్లడించాలని కోరుతూ సంస్థ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎ. సాయిప్రసాద్ రావు నేతృత్వంలో జిల్లా విద్యాధికారి కార్యాలయానికి దరఖాస్తుసమర్పించారు. దరఖాస్తులో పాఠశాలల అధికారిక గుర్తింపు సంఖ్యలు, అనుమతి తేదీలు, 2025--26 విద్యా సంవత్సరానికి సంబంధించిన గుర్తింపు పునరుద్ధరణ వివరాలను కోరారు. అలాగే పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపా ధ్యాయుల విద్యార్హతలు, ఉపాధ్యాయ--విద్యార్థి నిష్పత్తి, విద్యా హక్కు చట్టం నిబంధనల ప్రకారం 1:30 నిష్పత్తి అమలవుతోందా అనే వివరాలను ఇవ్వాలని కోరారు.

25 శాతం ఉచిత ప్రవేశాల వివరాలు: విద్యా హక్కు చట్టం కింద 25 శాతం ఉచిత కోటాలో 2022 నుంచి 2025 వరకు ప్రైవేట్ పాఠశాలల్లో జరిగిన ప్రవేశాలు, ఆయా పాఠశాలలకు చెల్లించిన రీయింబర్స్‌మెంట్ నిధుల వివరాలను వెల్లడించాలని కోరారు. మౌలిక వసతులపై సమాచారం: పాఠశాలల్లో తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్, ఆటస్థలాలు, పాఠ్యపుస్తకాలు, యూనిఫాంల పంపిణీ తదితర సదుపాయాల వివరాలను కూడా కోరారు.

భద్రతా ప్రమాణాలు: పాఠశాల భవనాల సామర్థ్య ధ్రువపత్రాలు, అగ్నిమాపక భద్రతా ధ్రువపత్రాలు, పాఠశాల బస్సుల రవాణా భద్రత, డ్రైవర్ల లైసెన్సులు, ప్రథమ చికిత్స సదుపాయాలకు సంబంధించిన వివరాలను ఇవ్వాలని దరఖాస్తులో పేర్కొన్నారు.

ఫీజుల పారదర్శకత: 2025--26 విద్యా సంవత్సరానికి తరగతుల వారీగా వసూలు చేస్తున్న ఫీజుల వివరాలతో పాటు, ఉపాధ్యాయుల్లో మానసిక ఒత్తిడిని తగ్గించేందుకు పాఠశాలల్లో చేపట్టిన కార్యక్రమాల వివరాలను వెల్లడించాలని కోరారు.

విద్యార్థుల భవిష్యత్తు, భద్రతను దృష్టిలో ఉంచుకుని కోరిన సమగ్ర సమాచారాన్ని విద్యాశాఖ త్వరితగతిన అందించాలని అసోసియేషన్ ప్రతినిధులు కోరారు.

## పెండింగ్ స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్స్ వెంటనే విడుదల చేయాలి

### - విద్యార్థుల సర్టిఫికెట్లు నిలిపివేసే కళాశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలి: ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కేవై ప్రణయ్

**రాజేంద్రనగర్, ఆగస్టు 18 ( వార్త వేదిక సూర్య ) :**




తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్స్‌కు సంబంధించిన రూ.10,814 కోట్ల నిధులను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కేవై ప్రణయ్ డిమాండ్ చేశారు. ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడంతో వేలాది మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్ మెంట్స్‌ను విడుదల చేస్తామని హామీ ఇచ్చినప్పటికీ, ఇప్పటికీ విద్యార్థులకు పూర్తిస్థాయిలో నిధులు అందలేదని ప్రణయ్ విమర్శించారు. ప్రభుత్వం చెల్లించాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్ భారాన్ని విద్యార్థులు, తల్లిదండ్రులపై మోపడం అన్యాయమన్నారు. ఫీజులు చెల్లించలేదనే కారణంతో కొన్ని ప్రైవేట్ కళాశాలలు విద్యార్థుల ఒరిజినల్ సర్టిఫికెట్లు, బదిలీ ధ్రువపత్రాలు, మార్కుల మెమోలు, ఇతర విద్యా పత్రాలను తమ వద్దే ఉంచుకుని విద్యార్థులు, తల్లిదండ్రులను ఇబ్బందులకు గురిచేస్తున్నాయని ఆరోపించారు. విద్యార్థుల సర్టిఫికెట్లను ఎలాంటి షరతులు లేకుండా వెంటనే అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

విద్యార్థుల ధ్రువపత్రాలను నిలిపివేసే విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, విద్యార్థుల నుంచి అక్రమంగా వసూలు చేసిన మొత్తాలను తిరిగి చెల్లించేలా చర్యలు చేపట్టాలని కోరారు. నిధుల విడుదలలో జాప్యం కారణంగా విద్యార్థులు తమ చదువులను కొనసాగించలేని పరిస్థితి ఏర్పడుతోందని, ముఖ్యంగా పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం విద్యార్థుల విద్యను బాధ్యతగా చూడాలని, ప్రైవేట్ కళాశాలల ఆర్థిక ప్రయోజనాల కోసం విద్యార్థులను ఇబ్బందులకు గురిచేయకూడదని ప్రణయ్ అన్నారు. ప్రతి విద్యా సంవత్సరం ప్రారంభంలోనే స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్స్ నిధులు విడుదలయ్యేలా శాశ్వతమైన నిధుల విడుదల వ్యవస్థను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల హక్కుల పరిరక్షణ కోసం ఎస్ఎఫ్ఐ నిరంతరం పోరాటం చేస్తుందని ఆయన స్పష్టం చేశారు. పెండింగ్ నిధులను వెంటనే విడుదల చేయడంతో పాటు విద్యార్థుల సర్టిఫికెట్లను తక్షణమే అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు వడ్ల శ్రీకాంత్, ఎస్ఎఫ్ఐ నాయకులు తనిష్క్, అభినవ్, రుద్రాక్ష, సాయి హర్ష, నిహారిక, రామ్ చరణ్, తరుణ్, రాజేష్, విష్ణువర్ధన్ తదితరులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఫూల్‌బాగ్ జీహెచ్‌ఎంసీ కార్యాలయంలో లంచం కలకలం

### - రూ.20 వేల లంచం తీసుకుంటూ టౌన్ ప్లానింగ్ సూపర్‌వైజర్ అరెస్ట్

**రాజేంద్రనగర్, ఆగస్టు 18 ( వార్త వేదిక సూర్య ) :**



జీహెచ్‌ఎంసీ టౌన్ ప్లానింగ్ విభాగంలో లంచం వ్యవ హారం వెలుగులోకి వచ్చింది. ఫూల్‌బాగ్ జీహెచ్‌ఎంసీ కార్యాలయంలో టౌన్ ప్లానింగ్ సూపర్‌వైజర్ ప్రభావతి రూ.20 వేల లంచం స్వీకరిస్తూ అవినీతి నిరోధక శాఖ అధికారులకు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. ఓ పనికి సంబంధించిన వ్యవహారంలో లంచం డిమాండ్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఫిర్యాదు అందు కున్న ఏసీబీ అధికారులు పక్కా ప్రణాళికతో దాడి నిర్వహించి, లంచం తీసుకుంటున్న సమయంలో ప్రభావతిని అదుపులోకి తీసుకున్నారు. ఘటనతో ఫూల్‌బాగ్ జీహెచ్‌ఎంసీ కార్యాలయంలో కలకలం రేగింది. లంచం ఆరోపణలపై ఏసీబీ అధికారులు తదుపరి విచారణ చేపట్టారు. ఈ వ్యవహారానికి సంబంధించి పూర్తి వివరాలు దర్యాప్తు అనంతరం వెల్లడయ్యే అవకాశం ఉంది.



# నాగర్‌కర్నూల్



## రోడ్డు ప్రమాద బాధిత కుటుంబాలను ఆదుకోవాలి

### - తక్షణమే రోడ్డు వెడల్పు పనులు చేపట్టాలి: సోలిపేట శ్రీనివాస్ రెడ్డి

రాజేంద్రనగర్, ఆగస్టు 18 ( వార్త వేదిక సూర్య ) :

బండ్లగూడ నుంచి కిస్మత్‌పూర్‌కు వెళ్లే ప్రధాన రహదారిపై సరస్వతి విద్యాపీఠం పాఠశాల సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో రమేష్ రెడ్డి మృతి చెందడం, ఆయన కుమారుడు తీవ్రంగా గాయపడి కోమాలోకి వెళ్లడం పట్ల తెలంగాణ రక్షణ సేన నాయకులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనకు ప్రధాన కారణాల్లో రహదారి ఇరుకుగా ఉండటం, రోడ్డు వెడల్పు పనులు ఎన్నో రోజులుగా పెండింగ్‌లో ఉండటమేనని వారు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో సోలిపేట శ్రీనివాస్ రెడ్డి జీహెచ్‌ఎంసీ రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన రమేష్ రెడ్డి కుటుంబాన్ని, తీవ్రంగా గాయపడిన ఆయన కుమారుడి కుటుంబాన్ని ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ప్రమాదాల నివారణకు బండ్లగూడ--కిస్మత్‌పూర్ రహదారి వెడల్పు పనులను ఎలాంటి ఆలస్యం లేకుండా ప్రారంభించాలని కోరారు. రోడ్డు విస్తరణలో ఆస్తులు కోల్పోయే కుటుంబాలకు నిబంధనల ప్రకారం తక్షణమే నష్టపరిహారం చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. ఇలాంటి విషాద ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు.

ప్రమాద ఘటనపై సమాచారం తెలుసుకున్న తెలంగాణ రక్షణ సేన నాయకులు నీరుడు సర్వేష్ ముదిరాజ్‌తో పాటు పార్టీ కార్యకర్తలు సంబంధిత ఉన్నతాధికారులకు వినతిపత్రం అందజేశారు. రహదారి సమస్యను తక్షణమే పరిష్కరించకపోతే ప్రజల తరఫున ఉద్యమాన్ని చేపడతామని వారు హెచ్చరించారు.

## బహుజన రాజ్యాధికారం కోసం పోరాడిన ధీశాలి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

### మూసాపేట్ డివిజన్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్

కూకట్ పల్లి, ఆగస్టు 18 (వార్త వేదిక సూర్య) :



బహుజన రక్షకుడు, విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని పురస్కరించుకుని మూసాపేట్ జనతా నగర్‌లో శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ అణచివేతకు వ్యతిరేకంగా, సామాజిక న్యాయం మరియు బహుజన రాజ్యాధికారం కోసం పోరాడిన ధీశాలి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని కొనియాడారు. ఆయన చూపిన పోరాట పటిమ, ఆత్మగౌరవ ప్రయాణం నేటి తరానికి ఎంతో ఆదర్శనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రమేష్ గౌడ్, బాలరాజు గౌడ్, కర్క రవీందర్, అశోక్, గరిగె తుకారాం, ఇనుగంటి రాజు, సంతోష్, నవీన్, కిరణ్, శిరీష తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా మహేశ్వరం శ్రీ గడికోట మైసమ్మ పునఃప్రతిష్ఠ వేడుకలు

మహేశ్వరం, ఆగస్టు 18: వార్త వేదిక సూర్య



మహేశ్వరం మండల కేంద్రంలోని శ్రీ గడికోట మైసమ్మ అమ్మవారి విగ్రహ పునఃప్రతిష్ఠ కార్యక్రమాలు వైభవంగా కొనసాగుతున్నాయి. మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న ఈ వేడుకల్లో భాగంగా మంగళవారం పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.

**వేదమంత్రోచ్చారణల మధ్య హోమాలు**

మంగళవారం ప్రాతఃకాల పూజల అనంతరం ఆవాహిత మండప దేవత హోమాలు నిర్వహించారు. అనంతరం గణపతి, రుద్ర, నవగ్రహ, అమ్మవారి మూలమంత్ర హోమాలను అర్చకులు వేదమంత్రోచ్చారణల మధ్య నిర్వహించారు. ఇప్పటికే సోమవారం గోపూజ, గణపతి పూజ, పుణ్యవచనం, పంచగవ్యం, యాగశాల ప్రవేశం, అఖండ దీపారాధన, కలశ స్థాపన, నవగ్రహ వాస్తు, అంకురారోపణ, అగ్నిప్రతిష్ఠ, హోమాలు తదితర కార్యక్రమాలను నిర్వహించారు.

**బుధవారం ప్రాణప్రతిష్ఠ**

బుధవారం ప్రాతఃకాల పూజలు, దీక్షా హోమాలతో పాటు యంత్ర ప్రతిష్ఠ నిర్వహించనున్నారు. ఉదయం 8.29 గంటలకు అమ్మవారి ప్రాణప్రతిష్ఠ కార్యక్రమం జరగనుంది. అనంతరం బింబ కళాన్యాసం, గర్త పూజలు, దిష్టికుంభం, బలి ప్రధానం, మహాపూర్ణాహుతి తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నారు. అమ్మవారి విగ్రహ పునఃప్రతిష్ఠ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, యువకులు, గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సర్పంచ్ మునగపాటి నవీన్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ జోరల రమేష్, శివగంగ దేవాలయ చైర్మన్ అల్లే కుమార్, మాజీ ఎంపీటీసీ సుదర్శన్ యాదవ్, మాజీ సర్పంచ్ కూన యాదయ్య, స్వర్ణగంటి ఆనందం, కాకి ఈశ్వర్, శివమూర్తి, పోతర్ల అంబయ్య యాదవ్, నిమ్మగూడెం సుధీర్ గౌడ్, వీరిబాబుతో పాటు గ్రామ పెద్దలు, యువకులు, చిన్నారులు పాల్గొన్నారు.

# సర్వాయి పాపన్న స్ఫూర్తితో కల్లుగీత కార్మిక హక్కులకై పోరాడుదాం

నల్లగొండ బ్యూరో, ఆగస్టు 18 (వార్తా వేదిక సూర్య )

16 వ శతాబ్దం నాటి విప్లవ యోధుడు సర్దార్ పాపన్న స్ఫూర్తితో కలుగీత కార్మికుల హక్కుల రక్షణకై పోరాడుదామని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం మాజీ రాష్ట్ర కమిటీ సభ్యులు దండెంపల్లి సత్తయ్య, జిల్లా అధ్యక్షులు కొండ వెంకన్న పిలుపునిచ్చారు.

మంగళవారం తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న 376 జయంతిని సుందరయ్య భవన్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..సబ్బండవర్గ ప్రజలను ఏకం చేసి రాజులు భూస్వాములకు, దోపిడికి వ్యతిరేకంగా ఎదురొడ్డి తెల్లోడి పాలన మీద తిరుగుబాటు ప్రకటించి దేశానికి స్వాతంత్ర్యం సంపాదించి పెట్టిన ఎందరో స్వాతంత్ర్య సమరయోధులకు చరిత్రలో స్థానం దక్కడం సంతోషించదగ్గ విషయం. ముఖ్యంగా తెలంగాణ ప్రాంతాన్ని పట్టిపీడిస్తున్న భూస్వాములు, దొరల గుత్తాధిపత్యాన్ని ఎదురించి తానే సొంతంగా ఒక రాజ్యాన్ని ఏర్పాటు చేసుకోవడంతో పాటు ఏకంగా గోల్కొండ కోటనే ఏలిన ధీరుడిగా చరిత్రకెక్కిన ఒక బహుజన వీరుడు సర్వాయి పాపన్న అని కొనియాడారు. బహుజనులకే రాజ్యాధికారం దక్కాలని 17వ శతాబ్ధంలోనే గొంతెత్తి నినదించడమే కాదు..పిడికిలి ఎత్తి పోరాడి గెలిచిన యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న అని అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా జనగాం తాలూకాబెల్గాం గ్రామం 1650 ఆగస్టు 18న పుట్టిన పాపన్న... పాతికేండ్ల యవస్సులోనే విప్లవవీరునిగా



మారాడు. చిన్నతనంలోనే తల్లిదండ్రులను పోగొట్టుకొని అభ్యుదయ భావాలతో రెబలిస్టిక్ అప్రోచ్తో ఉండేవాడని చరిత్ర చెబుతోంది. అట్టడుగువర్గాల బానిస బతుకుల్లో వెలుగులు నింపేందుకు పోరాడిన యోధుడు పాపన్న స్ఫూర్తితో కల్లుగీత కార్మికుల పెండింగ్ ఎక్స్‌గ్రేషియా నిధులు విడుదల చేయాలని కల్లుగీత తో పాటు నీరా అనుబంధ వృత్తుల అభివృద్ధి కోసం ప్రభుత్వాలు నిధులు కేటాయింప చేయడం కోసం ప్రజా పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా సీనియర్ నాయకులు వేములకొండ పుల్లయ్య హాలియా అధ్యక్షులు నర్సింగ్ సైదులు, కార్యదర్శి కాట్నం పరమేష్ ఉపాధ్యక్షులు కాసాని సత్తయ్య, పోడిశెట్టి వీరయ్య, తండు శివశంకర్, దేవరకొండ లింగమయ్య, గుండు శీను, కట్నం నవీన్ కప్పల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలి



### కనీస వేతనం 26,000 నిర్ణయించాలి

### సిఐటియు జిల్లా కార్యదర్శి ఎండి సలీం

నల్లగొండ బ్యూరో, ఆగస్టు 18 (వార్తా వేదిక సూర్య )

మిషన్ భగీరథలో మంచినీరు సరఫరా చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎండి సలీం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం తెలంగాణ మిషన్ భగీరథ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) నల్లగొండ జిల్లా కమిటీ సమావేశం సిఐటియు కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా సలీం మాట్లాడుతూ శాశ్వత స్వరూపం కలిగిన పనులలో కాంట్రాక్టు విధానం ఉండకూడదని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం మంచినీటి సరఫరా విభాగం శాశ్వతమైనది కాబట్టి కాంట్రాక్ట్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రెండవ పిఆర్సి లో కనీస వేతనం 26,000 నిర్ణయించి అమలు చేయాలని హెల్త్ కార్డులు ట్రావెలింగ్ అలవెన్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నుండి ఎలాంటి గుర్తింపు లేకుండా గ్రామాలకు మంచినీరు సరఫరా చేస్తూ ప్రమాదాలు జరిగిన సందర్భంలో ఎలాంటి నష్టపరిహారం పొందలేక కుటుంబాలు అనాధలుగా మారే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రతి రెండు సంవత్సరాలు సంవత్సరాలకు ఒకసారి వేతన ఒప్పందాలు జరగాలని డిమాండ్ చేశారు. ఏప్రిల్ నుండి వేతనాలు పెరగాల్సిన టైంలో ఇంతవరకు కాంట్రాక్టర్లు జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేయకుండా కాలయాపన చేస్తున్నారని అధికారులు చొరవ తీసుకొని కాంట్రాక్టర్లతో జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలు పరిష్కరించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సమ్మెకు పోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దండెంపల్లి సత్తయ్య యూనియన్ జిల్లా అధ్యక్షులు జంజరాల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కుడుతాల సైదులు, కోశాధికారి ఉయ్యాల మురళి, జిల్లా కమిటీ సభ్యులు శంకర్, కిరణ్, సైదులు, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్ హాస్టల్‌ను తక్షణమే ప్రారంభించాలి

- విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యంతో నేటికీ తెరుచుకోని మోడల్ స్కూల్ హాస్టల్
- విద్య సంవత్సరం ప్రారంభం అయి నేటికి మూడు నెలలు గడుస్తున్న తెరుచుకొని మోడల్ స్కూల్ హాస్టల్
- రెండు రోజుల్లో హాస్టల్ ప్రారంభించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతాం
- బిఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ

దేవరకొండ ఆగస్టు 18 ( వార్త వేదిక సూర్య ):-

పీఏ పల్లి మోడల్ స్కూల్ హాస్టల్‌ను తక్షణమే ప్రారంభించాలని బిఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ విద్యాశాఖ అధికారులను డిమాండ్ చేశారు. మంగళవారం పీఏ పల్లి మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ హాస్టల్ ప్రారంభం కాకపోవడంతో మోడల్ స్కూల్ విద్యార్థులు



తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభమై రోజులు గడుస్తున్నప్పటికీ విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యం కారణంగా నేటికీ హాస్టల్ తెరుచుకోకపోవడం బాధాకరమన్నారు.. హాస్టల్ సౌకర్యం లేక విద్యార్థులు, వారి తల్లిదండ్రులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి హాస్టల్‌ను ప్రారంభించే చర్యలు చేపట్టాలని బొడ్డుపల్లి కృష్ణ డిమాండ్ చేశారు.రెండు రోజుల్లోగా పీఏ పల్లి మోడల్ స్కూల్ హాస్టల్‌ను ప్రారంభించకపోతే విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన విద్యాశాఖ అధికారులను హెచ్చరించారు.విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని అధికారులు ఇకనైనా నిర్లక్ష్యాన్ని వీడి తక్షణమే హాస్టల్‌ను ప్రారంభించాలని ఆయన కోరారు



## బహుజన రాజ్య స్థాపనకు సర్వాయిపాపన్న చేసిన పోరాటం చిరస్మరణీయం

### టిపీసీసీ ఉపాధ్యక్షులు బండి రమేష్

కూకట్ పల్లి, ఆగస్టు 18 (వార్త వేదిక సూర్య) :

బహుజనుల బాగుకోసం కత్తిపట్టిన పోరాడిన వీరుడు సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలు మూసాపేటలోని జనతానగర్ లో శేఖర్ గౌడ్, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో టిపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి పార్టీ ఇంచార్జ్, కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ పాల్గొని పాపన్న విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ బహుజన రాజ్య స్థాపనకు సర్వాయిపాపన్న పోరాటం చేసి చరిత్రలో చిరస్మరణీయుడు అయ్యారని, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం కూడా బహుజనులకు సముచిత స్తానం కల్పించి గౌరవించుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, సీనియర్ నాయకులు కర్క పెంటయ్య, డివిజన్ ప్రెసిడెంట్ తూము సంతోష్ , డివిజన్ ప్రెసిడెంట్ కలికోట శంకర్, సీనియర్ నాయకులు సునీల్, నాగరాజు, యూత్ కాంగ్రెస్ సలీం, సీనియర్ నాయకులు చున్నుపాషా, కేబుల్ శ్రీను, మధు, సప్పిడి భాస్కర్, సచిన్, లక్ష్మీనారాయణ,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు సేవ చేయడమే ఈఎల్వి ఫౌండేషన్ లక్ష్యం

గట్టుప్పల.ఆగస్టు18.వార్త వేదిక సూర్య:



ప్రజలకు సేవ చేయడమే ఈఎల్వి లక్ష్యమని ఈఎల్వి ఫౌండేషన్ చెర్మెన్ భాస్కర్ అన్నారు. గట్టుప్పల మండల కేంద్రం లో ఈఎల్వి ఫౌండేషన్ చెర్మెన్ ఇరుగుదిండ్ల బాస్కర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. వికలాంగులు కార్మికుల సమక్షంలో కేకు కటింగ్ చేశారు.తన జన్మదిన సందర్భంగా నియోజకవర్గ వ్యాప్తంగా ఆరు మండల పరిధిలోని పాఠశాల విద్యార్థులకు 120 సైకిళ్ళు 1000 మందికి పైగా ఆటో కార్మికుల కు వికలాంగులకు నిత్యావసర వస్తువులు వృద్ధులకు చేతికర్రలు పంపిణీ చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ శివన్నగూడెం ప్రాజెక్టు పూర్తి చేసి ప్రజలకు నిరందిచాలని లేని యెడల ప్రాజెక్టు పూర్తి చేసే వరకు మునుగోడు ప్రాంత ప్రజలకు సాగునీరు అందాలనే లక్ష్యతో తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పోరాటం చేస్తుందని అన్నారు.మునుగోడు ప్రాంత ప్రజలకు తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవ చేయడానికి ముందుంటామని అన్నారు.వేడుకల్లో మాజీ జడ్పీటిసి కర్నాటి వెంకటేశం,,ఫౌండేషన్ డైరెక్టర్ అశోక్, వైస్ ఎంపీపీ అవ్వారి శ్రీనివాస్,సర్పంచ్ లు ప్రభాకర్, సింగం వెంకటేశం,గోరిగే సత్తయ్య, శ్రీశేలం,ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా హనుమాన్ చాలీసా పారాయణం

దేవరకొండ ఆగస్టు 18 (వార్తా వేదిక సూర్య):-





కొండమల్లేపల్లి మండల పరిధిలోని కొలుముంతలపహాడ్ గ్రామంలో ఆంజనేయస్వామి దేవాలయం లో మంగళవారం హనుమాన్ చాలీసా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు . ఆలయాన్ని శుభ్రపరచి ఆంజనేయ స్వామి విగ్రహానికి అభిషేకం చేసి అలంకరణ చేశారు. ఈ సందర్భంగా హనుమాన్ భజన కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతి మంగళవారం కొలుముంతలపహాడ్ గ్రామంలో ఆంజనేయ స్వామి ఆలయం వద్ద ఉదయం 7 గంటలకు హనుమాన్ చాలీసా పారాయణం ఉంటుందని గ్రామస్తులందరూ పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వింజమూరు చంద్రమౌళి గారు, భత్తుల పరమేశ నూతనగంటి జగన్ , గాజుల కుశాల్ , ఏరుకొండ రాము లచ్చిరాం నాయక్ గారు, జయశ్రీ బొడ్డుపల్లి యాదయ్య , బొడ్డుపల్లి యాదగిరి , ఎలిజర్ల శ్రీను బొడ్డుపల్లి శ్రీను గారు తదితరులు పాల్గొన్నారు

# పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలి

### సిఐటియు జిల్లా కార్యదర్శి ఎండి సలీం

దేవరకొండ ఆగస్టు 18 (వార్తావేదిక సూర్య ):-

మంగళవారం రోజున కొండమల్లేపల్లి మండల కేంద్రంలో రైస్ మిల్ లారి డ్రైవర్స్ యూనియన్ సర్వసభ్య సమావేశం జరిగినది

ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా నల్లగొండ సిఐటియు జిల్లా కార్యదర్శి యండి సలీమ్ మాట్లాడుతూ

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ ప్రజలపై అధిక భారాలు మోపుతూ.అలవికాని కఠిన చట్టాలను అమలు పరుస్తూ కార్మికు జీవితాల్ని అగాధములోకి నెట్టుతున్నారని అన్నారు.



యాజమాన్యాల దయాదాక్షణ్యాలపై బ్రతుకు లీడుస్తున్న డ్రైవర్లకు నిరంతరం రద్దీ రోడ్లపై బండ్లను నడుపుతూ ప్రమాదాలకు గురైన సందర్భంలో కనీసం ఆరోగ్య భీమా రక్షణ లేని జీవితాన్ని గడుపుతున్నారు ఈదుస్థితికి ప్రభుత్వమే కారణమన్నారు.అనంతరం డ్రైవర్స్ యూనియన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు గౌరవ అధ్యక్షులుగా నల్ల వెంకటయ్య అధ్యక్షులుగా మహమ్మద్ రఫీ, ప్రధాన కార్యదర్శిగా బోడ ఏడుకొండలు, ఉపాధ్యక్షులుగా సైదులు, రత్నాచారి. సహాయ కార్యదర్శిగా మల్లేష్ శ్రీను సలహాదారుగా ఓ యాదగిరిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీని ఉద్దేశించి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు లకపాక రాజుగారు మాట్లాడుతూ మన హక్కుల కోసం ఏర్పడినటువంటి ఈ కమిటీ భవిష్యత్ పోరాటాలకు రూపకల్పన చేసుకుని హక్కులు సాధించే వరకు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు,

ఈ కార్యక్రమములో సిఐటియు సీనియర్ నాయకులు ఓ యాదగిరి లింగయ్య సత్తిబాబు రామస్వామి అంజయ్య కొండల్ రాజు ఆంజనేయులు రామస్వామి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2
సంచిక : 91
బుధవారం
19 ఆగష్టు 2026



## తెలుగు లెక్షరర్‌ను వెంటనే సస్పెండ్ చేయాలి

దేవరకొండ ఆగస్టు 18 (వార్తా వేదిక సూర్య ):-

తెలంగాణ రాష్ట్ర గిరిజన సంగం. నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి పాల్త్యా సురేష్ నాయక్ డిమాండ్ చేశారు చదువు తున్న విద్యార్థుల పట్ల అసభ్యకరమైన ప్రవర్తన అసభ్యకరమైన మాటలు మాటలు మాట్లాడటం సరికాదు విద్యార్థుల ను మంచి విద్యా అందించాబోయ్ వారిని క్రమశిక్షణ నేర్పించాబోయ్ విద్యార్థుల మనోభావాలు దెబ్బతిసేలా ప్రవర్తించి నా తెలుగు లెక్షలర్ ను పనిస్మెంట్ తో పాటు భవిష్యత్ లో కూడా ఉద్యోగం ఉండకుండా చేయాలనీ ఆయన కోరారు

## కేతావత్ చిరు మృతి బాధాకరం

### బీ ఆర్ యస్ రాష్ట్ర నాయకులు కేతావత్ భీల్యా నాయక్

దేవరకొండ ఆగస్టు 18 (వార్తా వేదిక సూర్య):-



నేరడుగొమ్ము మండలం చిన్నమునిగల్ గ్రామానికి చెందిన కేతావత్ చిరు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం బాధాకరమని బీ ఆర్ యస్ రాష్ట్ర నాయకులు కేతావత్ భీల్యానాయక్ అన్నారు.మంగళవారం స్వగ్రామం లో చిరు మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....చిరు ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి కుటుంబానికి 10,000 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు

ఆయన వెంట జీవన్ భగత్, కేతావత్ మంజ్య నాయక్, కేతావత్ డాక్యా, కేతావత్ హరిలాల్ నాయక్, కేతావత్ నాగు నాయక్, సోమా నాయక్, కేతావత్ చంటి, బిచ్చు, బిక్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితం ఆదర్శనీయం

గట్టుప్పల.ఆగస్టు 18.వార్త వేదిక సూర్య:



బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం పోరాటం చేసిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితం ఆదర్శనియమాని గీత కార్మిక సంఘం అధ్యక్షుడు మాధగని రామస్వామి అన్నారు. గట్టుప్పల మండల కేంద్రంలో సర్వాయి పాపన్న 376 జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి పనిచేసిన మహనీయుడు సర్వాయి పాపన్న అని కొనియాడారు ఈ కార్యక్రమంలో గీత కార్మిక సంఘం మండల అధ్యక్షుడు మాద గాని రామస్వామి పెదగాని రాములు కర్నాటి సుధాకర్ భీమగాని వెంకటేశం పెదగాని నరసింహ దేవయ్య బోయపల్లి రమేష్ భీమగాని వెంకటేశం తదితరులు పాల్గొన్నారు

## కేతావత్ మహేష్‌ను పరామర్శించిన మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

దేవరకొండ ఆగస్టు 18 (వార్త వేదిక సూర్య):-



నేరడుగొమ్ము మండలం చిన్నమునిగల్ గ్రామానికి చెందిన కేతావత్ మహేష్ రోడ్డు ప్రమాదంలో గాయపడి దేవరకొండ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. మంగళవారం దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లిన దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ గారు కేతావత్ మహేష్‌ను పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు.ఈ సందర్భంగా కేతావత్ మహేష్ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయన వెంట కేతావత్ నాగు, వడత్య బాలు పాల్గొన్నారు.

## మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న సోలార్ విద్యుత్ ప్లాంట్‌కు స్థల పరిశీలన



జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్

నాగర్ కర్నూల్ ఆగస్టు18 ( వార్త వేదిక సూర్య ) :

కొల్లాపూర్ నియోజకవర్గంలోని మహిళా సంఘాలను ఆర్థికంగా మరింత బలోపేతం చేయడంతో పాటు, వారికి స్వయం ఉపాధి అవకాశాలను పెంపొందించే లక్ష్యంతో సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు అవసరమైన ప్రభుత్వ స్థలాన్ని ఎంపిక చేయాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ రెవెన్యూ, ఐకేపీ అధికారులను ఆదేశించారు.

మంగళవారం ఉదయం కొల్లాపూర్ మండలం మాచినేనిపల్లి గ్రామ శివారులో మహిళా సంఘాల ఆధ్వర్యంలో సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు ప్రతిపాదించిన స్థలాన్ని కలెక్టర్ సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 119లో ఉన్న సుమారు 8 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించిన ఆయన, ప్లాంట్ ఏర్పాటుకు ఆ స్థలం ఎంతవరకు అనుకూలంగా ఉంటుందనే అంశంపై అధికారులతో చర్చించారు.

సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు అవసరమైన మౌలిక సదుపాయాలు, స్థల స్వరూపం, రహదారి సౌకర్యం, విద్యుత్ ప్రసారానికి ఉన్న అవకాశాలు తదితర అంశాలపై కలెక్టర్ అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్లాంట్ నిర్మాణానికి అవసరమైన సాంకేతిక, ఆర్థిక అంశాలను క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించాలని సూచించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళా సంఘాల సభ్యులను ఆర్థికంగా స్వావలంబన దిశగా తీసుకెళ్లేందుకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు.

మహిళా సంఘాల ఆధ్వర్యంలో సౌర విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు చేయడం ద్వారా వారికి స్థిరమైన ఆదాయ వనరు సమకూరే అవకాశం ఉందని, అందుకు అనుకూలమైన ప్రభుత్వ స్థలాన్ని అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకుని ఎంపిక చేయాలని అధికారులను ఆదేశించారు.

సంప్రదాయ ఇంధన వనరులకు ప్రత్యామ్నాయంగా సౌర విద్యుత్ వినియోగాన్ని పెంచడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు కూడా దోహదపడుతుందని, ప్రతిపాదిత సోలార్ విద్యుత్ ప్లాంట్‌కు సంబంధించి సాంకేతికంగా, ఆర్థికంగా సాధ్యాసాధ్యాలను అంచనా వేసి సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని సూచించారు.

సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి, స్థల ఎంపిక, మౌలిక సదుపాయాలు, విద్యుత్ ప్రసారం తదితర అంశాలపై పూర్తి వివరాలతో ప్రతిపాదన రూపొందించాలని కలెక్టర్ ఆదేశించారు. మహిళలు అన్ని రంగాల్లో ఆర్థికంగా అభివృద్ధి చెందేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని ఆయన తెలిపారు.

జిల్లా కలెక్టర్ వెంట కొల్లాపూర్ ఆర్డీవో బన్సీలాల్, ఎంపీడీఓ, ఐకేపీ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.






## 'ప్రాథమిక విద్య' చిత్రానికి ప్రత్యేక బహుమతి..

నల్లగొండ బ్యూరో, ఆగస్టు 18 (వార్తా వేదిక సూర్య )

ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ప్రెస్ క్లబ్ హైదరాబాద్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి ఫోటోగ్రఫీ పోటీల్లో 'ప్రాథమిక విద్య' అంశంపై తీసిన చిత్రానికి ది హాన్స్ ఇండియా ఫోటో జర్నలిస్ట్ ముచ్చర్ల శ్రీనివాస్ గౌడ్ ప్రత్యేక బహుమతికి ఎంపికయ్యారు. ఈ అవార్డును ఈ నెల 23న ఆదివారం హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో అందుకోనున్నారు.అదేవిధంగా కర్ణాటక మీడియా సంస్థ నిర్వహించిన జాతీయస్థాయి ఫోటోగ్రఫీ పోటీల్లో ఆయన తీసిన మరో వార్తా చిత్రం ఉత్తమ వార్తా చిత్రంగా ఎంపికైంది. ఫోటో జర్నలిజంలో విశేష ప్రతిభ కనబరుస్తున్న శ్రీనివాస్ గౌడ్‌కు గతంలోనూ పలు ఉత్తమ వార్తా చిత్రాలకు అవార్డులు లభించాయి. వరుసగా రాష్ట్ర, జాతీయ స్థాయిలో అవార్డులు సాధిస్తున్న ఆయనను పలువురు అభినందించారు.

## బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి

నాగర్ కర్నూల్ ఆగస్టు 18 (వార్త వేదిక సూర్య ) :



నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా బీఎస్పీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జయంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బీఎస్పీ జిల్లా అధ్యక్షులు బోనాసి రాంచందర్ అడ్వకేట్ గారు మాట్లాడుతూ వరంగల్ జిల్లా ఖిలాషాపూర్ కోట కేంద్రంగా తన సామ్రాజ్యం స్థాపించి, రజాకర్ల, భూస్వాములు, పెత్తందారీ వ్యవస్థను ధ్వంసం చేసి బహుజన ప్రజలకు విముక్తి కలిగించి, బహుజన రాజ్యాన్ని స్థాపించిన మహా చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్, ఆయన ఆశయాన్ని తెలంగాణలో కొనసాగించాలంటే బహుజనులు అందరూ ఏకమై తెలంగాణ గడ్డపై బహుజన రాజ్యాన్ని స్థాపించాలని మాట్లాడారు, ఈ కార్యక్రమంలో బీఎస్పీ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి బోనాసి భాస్కర్, బిజినాపల్లి మండల అధ్యక్షుడు పానుగంటి రాంచందర్ అడ్వకేట్, బిఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ, నాగర్ కర్నూల్ బిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మద్దెలబండ సాయిబాబు, అసెంబ్లీ కార్యదర్శి కాకునూరి మధు, బిఎస్పి జిల్లా నాయకులు హర్ష ముదిరాజ్, పాల్గొన్నారు.

## సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకం



జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటీల్

నాగర్ కర్నూల్ ఆగస్టు 18 ( వార్త వేదిక సూర్య ) :

నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటీల్ ముఖ్య అతిథిగా సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అణగారిన, బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం, సామాజిక సమానత్వం కోసం ధైర్యంగా పోరాడిన మహనీయుడని కొనియాడారు. సమాజంలో నెలకొన్న అసమానతలు, దోపిడీ, అన్యాయాలకు వ్యతిరేకంగా ఆయన సాగించిన పోరాటం నేటికీ స్ఫూర్తిదాయకమని తెలిపారు.

సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు సమాన అవకాశాలు, హక్కులు లభించేలా ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని కలెక్టర్ సూచించారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా అధికారులు కృషి చేయాలని ఆదేశించారు.

సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను కేవలం జయంతి వేడుకలకే పరిమితం చేయకుండా, ఆయన చూపిన సామాజిక సమానత్వం, సామాజిక న్యాయం, ప్రజా సంక్షేమం వంటి విలువలను ప్రతి ఒక్కరూ జీవితంలో ఆచరించాలని, సమాజంలో వివక్షకు తావులేకుండా అన్ని వర్గాల ప్రజలు పరస్పర సహకారంతో ముందుకు సాగినప్పుడే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని కలెక్టర్ సూచించారు.

వెనుకబడిన తరగతుల సంక్షేమం, విద్య, ఉపాధి, ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను అర్హులైన వారు సద్వినియోగం చేసుకునేలా విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజల హక్కులు, సంక్షేమం, సామాజిక న్యాయం కోసం సర్వాయి పాపన్న గౌడ్ చేసిన కృషిని నేటి తరానికి తెలియజేయాలని అధికారులను కోరారు.

ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, బిసి సంక్షేమ శాఖ సహాయ అధికారి శ్రీరాములు, వివిధ శాఖల జిల్లా అధికారులు, గౌడ కుల సంఘాల నాయకులు, ఇతర ప్రముఖులు పాల్గొని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్‌కు నివాళులర్పించారు.

# మానవ సంబంధాలు మంటగలుస్తున్నాయి





## ఆస్తుల కోసమే హత్యలు. డి.ఎస్. పి బుర్రి శ్రీనివాసులు

నాగర్ కర్నూల్ ఆగస్టు 18 (వార్త వేదిక సూర్య ) :

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని సీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డి.ఎస్.పి బుర్రి శ్రీనివాసులు మాట్లాడుతూ తెలకపల్లి మండలం రాకుండా గ్రామానికి చెందిన మృతురాలు నాగి బంగారమ్మ (43) భర్తతో విడిపోయి కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తుంది, తాడూరు గ్రామానికి చెందిన పోతుల భీమయ్య తో అక్రమ సంబంధం ఏర్పడింది. ఇది ఇలా ఉండగా కొన్ని సంవత్సరాల కిందట మృతురాలి దగ్గర నిందితుడు డబ్బు అప్పుగా తీసుకున్నాడు. తన డబ్బు తనకు ఇవ్వాలంటూ పలుమార్లు అడగగా తన అడ్డు తొలగించుకోవాలని పథకం ప్రకారం డబ్బులు ఇస్తాను తన పొలం దగ్గరికి రావాలంటూ పిలిపించి తన బుల్లోరా వాహనం టా 31 గూ4888 తనపై ఎక్కించి హత్య చేశాడు. మృతురాలి కుమారుడు పోలీసులకు ఫిర్యాదు చేయగా ఎస్సై రాములు నిందితుని అదుపులోకి తీసుకొని విచారించగా నేరం ఒప్పుకోవడం జరిగింది.

### ఆస్తి కోసం ప్రియురాలిని కత్తితో గొంతు కోసి హత్య

బిజినపల్లి మండలం బొర్సుగడ్డ తండా గ్రామము ఇప్పల తాండ కు చెందిన కేతావత్ చిట్టెమ్మ(43)కూలి పని చేసుకుని జీవనం సాగిస్తోంది. మూడు సంవత్సరాల క్రితం భర్త మృతి చెందాడు. సంతానం లేదు..ఈనెల 15న రాత్రి 9 గంటల సమయంలో మృతురాలు చిట్టెమ్మ ఇంట్లో ఒంటరిగా ఉండటాన్ని గమనించిన యారాలు హిరమ్మ ఇంటికి వెళ్లింది. ఇద్దరూ కలిసి మద్యం సేవించారు. మత్తులోకి జారుకున్న చిట్టెమ్మను కత్తితో గొంతు కోసి హత్య చేసింది. అనంతరం మృతురాలి కాళ్లకున్న వెండి కడియాలు, గొలుసులను తీసుకుని పరారైంది.

మరుసటి రోజు ఇంటి నుంచి దుర్వాసన రావడంతో స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. మరో యారాలు కొడుకు మూడవత్ వినోద్ ఫిర్యాదు మేరకు బిజినపల్లి ఎస్సై శంషుద్దీన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. విచారణలో నిందితురాలు హిరమ్మనే హత్య చేసినట్లు ఒప్పుకుంది. ఆమెను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.ఈ విలేకరుల సమావేశంలో నాగర్‌కర్నూల్ సీఐ అశోక్ రెడ్డి, తాడూరు ఎస్సై రాములు, బిజినపల్లి ఎస్సై షంషుద్దీన్ , కానిస్టేబుల్ భీమయ్య, హోంగార్డు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయ సాధనకు కృషి చేయాలి

**మోత్కూరు, ఆగస్టు 18 ( వార్త వేదిక సూర్య):** పేద వర్గాల కోసం నిరంతర కృషి చేసిన బడుగు, బలహీన వర్గాల ఆశా జ్యోతి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ కోరారు. మంగళవారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి సందర్భంగా మోత్కూరులో ఆయన విగ్రహానికి బీసీ రిజర్వేషన్ సాధన సమితి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి జిల్లా నాయకులు కలిమెల నర్సయ్య, పట్టణ అధ్యక్షులు నిలిగొండ మత్స్యగిరి, స్థానిక నాయకులు బిరుదు శ్రీనివాస్, బైరగోని ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు. గౌడ సొసైటీ ఆధ్వర్యంలో...... సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని పురస్కరించుకొని గౌడ సొసైటీ ఆధ్వర్యంలో పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గౌడ సొసైటీ అధ్యక్షులు బీసు సత్తయ్య, స్థానిక గీత కార్మికులు బుర్ర కృష్ణ, మాజీ సర్పంచులు సూదగాని పాండు, తండ సత్తయ్య బుర్ర సంతోష్ తదితరులు పాల్గొన్నారు. మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో..... సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని పురస్కరించుకొని మంగళవారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రాచకొండ బాలరాజు గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, స్థానిక కౌన్సిలర్ కారు పోతుల వెంకన్న గౌడ్, మండల ,పట్టణ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు ముద్దం జయశ్రీ, అన్నెపు పద్మ , యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎర్రసానిపల్లి సందీప్ , ఉపాధ్యక్షులు అవిశెట్టి కిరణ్, సుంకిశాల అనిల్ మండల కాంగ్రెస్ నాయకులు బొడ్డుపల్లి కళ్యాణ్ చక్రవర్తి ఎడ్ల శ్రీను,గనగాని నర్సింహ్మ, ఎస్.పాండు, టి. సత్తయ్య, ఎడ్ల భగవంత్ బుర్ర యాదయ్య శేఖరాచారి, సమ్మయ్య పి రవి సమ్మయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు. దత్తప్పగూడెంలో.......

మండలంలోని దత్తప్ప గూడెం గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి ఆ గ్రామ గౌడ సంఘం, వివిధ పార్టీల నాయకుల ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ సర్పంచ్ గుండు యాదగిరి,మాజీ ఎంపిటిసి ఆకవరం లక్ష్మణాచారి, భాజపా నాయకులు గుంటి సతీష్,గౌడ కులస్తులు పాల్గొన్నారు. పొడిచేడులో....... మండలంలోని పొడిచేడు గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న జయంతి పురస్కరించుకొని గౌడ సంఘం ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం అధ్యక్షులు వల్లందాస్ వెంకటేష్ గౌడ్, ఉపాధ్యక్షులు ఖమ్మంపాటి సత్తయ్య గౌడ్, నాయకులు వంగల రమేష్ గౌడ్, కట్టంగూరు సైదులు గౌడ్, మల్లం సైదులు, దశరథ, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.





# యాదాద్రి భువనగిరి

## సోమయ్య కు ఆత్మీయ సన్మానం



**మోత్కూరు, ఆగస్టు 18 ( వార్త వేదిక సూర్య):** మోత్కూరు బీజేపీ పట్టణ మాజీ అధ్యక్షులు పోచం సోమయ్యను భాజపా అనుబంధంగా ఉన్న ఓబిసి మోర్చాకు జనగాం జిల్లా ఇంచార్జీగా ఆపార్టీ అధిష్టానం ఇటీవల నియమించింది. ఆయన నియామకం పట్ల బిజెపి అధ్యక్షురాలు చాడ మంజులారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం ఈ మేరకు ఆ పార్టీ కార్యాలయంలో పట్టణ బిజెపి శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో భాజపా జిల్లా నాయకులు గౌరు శ్రీనివాస్ గుప్తా, ఏనుగు జితేందర్ రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి జినుకల దశరథ, కార్యదర్శి తీగల శ్రీధర్ గౌడ్, స్థానిక నాయకులు నిలిగొండ మత్స్యగిరి, పోల్కం శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ వేముల వీరేశం కు ఆహ్వాన పత్రిక అందజేత



**రామన్నపేట ఆగస్టు 18 (వార్తా వేదిక సూర్య ) :** రామన్నపేట మండలం ఇంద్రపాల నగరం గ్రామంలో ఈనెల 23న నిర్వహించే ముత్యాలమ్మ తల్లి బోనాల పండుగ ఆహ్వాన పత్రికను ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం కు మాల కుల పెద్దలు అందజేశారు. ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యే వేముల వీరేశం ను శాలువతో సన్మానించి ముత్యాలమ్మ తల్లి బోనాల పండుగకి రావాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో రామన్న పేట మాజీ ఎంపీపీ పూస బాల నరసింహ, బందెల క్రిస్టఫర్, కొలుకులపల్లి చంద్రయ్య, కోలుకులపల్లి యాదగిరి, మహేష్ మల్లయ్య, భూతం భిక్షం,భూతం కుమారస్వామి, మహేష్ రవి, భూతం గణేష్, భూతం బాలస్వామి, భాజ నరేందర్, కోలుకులపల్లి బాలరాజు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా జన్మదిన వేడుకలు



**భువనగిరి టౌన్, ఆగస్టు 18 (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండి అవేస్ ఉల్ రహమాన్ చిస్తీ జన్మదిన సందర్భంగా తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు షానూర్ పలువురు జర్నలిస్టులు కలిసి శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేశారు. శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తెలం గాణ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు షానూర్ మాట్లాడుతూ, ఎండి అవేస్ ఉల్ రహమాన్ చిస్తీ ప్రజా సేవతో పాటు గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేస్తూ తనదైన ముద్ర వేస్తున్నారని అన్నారు. యువతలో పఠనాసక్తిని పెంపొందిం చేందుకు, విద్యార్థులకు మెరుగైన అవకాశాలు కల్పించేందుకు మరింతగా కృషి చేయాలని ఆకాంక్షించారు. ఆయనకు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు, బాధ్యతలు దక్కాలని, ప్రజా సేవలో మరింతగా రాణించాలని కోరుతూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అవేస్ ఉల్ రహమాన్ చిస్తీ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని, ప్రజా సేవలో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని జర్నలిస్టులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఖదిర్, జర్నలిస్టులు అల్తాఫ్, రిజ్వాన్ తదితరులు పాల్గొని ఎండి అవేస్ ఉల్ రహమాన్ చిస్తీని శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## ఓటరు జాబితా ప్రదర్శన




**మోత్కూరు, ఆగస్టు 18 ( వార్త వేదిక సూర్య);** సర్ ప్రక్రియలో భాగంగా మంగళవారం మోత్కూరు మున్సిపాలిటీ లోని 11,12 వార్డు కార్యాలయంలో ఓటరు జాబితా ప్రదర్శించారు. ఓటర్లు జాబితాను సరి చూసుకోవాలని ,ఓటు హక్కు లేని వారు, ఓటు కోల్పోయిన వారు ఫామ్ 6 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని మున్సిపల్ కౌన్సిలర్ కారుపోతుల వెంకన్న గౌడ్ తెలిపారు. బీఎల్ ఓ.లు బీసు శ్రీనివాస్,ఎన్. సతీష్, కూరేళ్ళ నాగరాజు, మార్కెట్ డైరెక్టర్ ఎం డి.సమీర్, నాయకులు షాకిరుద్దీన్,అవిశెట్టి కిరణ్,మరిపడిగ సాయి ఏరసానిపల్లి సందీప్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న 376వ జయంతి

**- మోకుదెబ్బ యాదాద్రి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వేడుకలు**



**యాదాద్రి భువనగిరి /వార్త వేధిక సూర్య:–** బహుజన చక్రవర్తి శ్రీశ్రీ సర్దార్ సర్వాయి పాపన్న 376వ జయంతి ఉత్సవాలను యాదాద్రి భువనగిరి జిల్లాలో ఘనంగా నిర్వహించారు. గౌడ జన హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు గుల్లపల్లి వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఈ వేడుకలను అత్యంత ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీఆర్పీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పటేల్ వనజక్క, రాష్ట్ర సహాయ కార్యదర్శి గిరగాని భిక్షపతి గౌడ్ హాజరై సర్వాయి పాపన్నకు ఘనంగా నివాళులర్పించారు. బహుజన రాజ్యాధికారం కోసం పాపన్న చేసిన అపూర్వ పోరాటాలను ఈ సందర్భంగా నాయకులు స్మరించుకున్నారు. ఈ వేడుకల్లో ఉపాధ్యక్షుడు బండి సత్యనారాయణ గౌడ్, ప్రధాన కార్యదర్శి దూడల వీరస్వామి గౌడ్, నాయకులు మొరిగాడి ఉప్పలయ్య గౌడ్, శ్రీనివాస్ గౌడ్, రమేష్ గౌడ్, భువనగిరి చంద్రమౌళి గౌడ్, శ్రీనివాస్, దూడల రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గుగ్గిళ్ళఎల్లయ్య సేవలు చిరస్మరణీయం



**మోత్కూరు, ఆగస్టు 18 ( వార్త వేదిక సూర్య):** పేద ప్రజల కోసం నిరంతరం కృషి చేసిన భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) మండల నాయకుడు దివంగత గుగ్గిళ్ళ ఎల్లయ్య సేవలు చిరస్మరణీయమని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి చేడే చంద్రయ్య అన్నారు. మంగళవారం ఎల్లయ్య 7వ, వర్ధంతిని పురస్కరించుకొని ఆయన స్వగ్రామం బుజిలాపురం ఆయన స్తూపం వద్ద సిపిఐ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి అన్నెపు వెంకట్, గీత పనివారాల సంఘం జిల్లా అధ్యక్షులు చాపల అంజయ్య, ప్రజానాట్య మండల జిల్లా అధ్యక్షులు బుషిపాక నర్సింహ్మ, బీసీ హక్కుల సాధన సమితి మండల అధ్యక్షులు పెండెం వెంకటేశ్వర్లు, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు మొగుళ్ల శేఖర్ రెడ్డి, మండల రైతు సంఘం అధ్యక్షులు మొగుళ్ల తిరుపతిరెడ్డి, సిపిఐ మండల సీనియర్ నాయకులు తాడూరి లక్ష్మీ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## మునిపంపుల దళిత కాలనీలో రాచకాల్వ సమస్యను పరిష్కరించాలి

**- ఇండ్ల మధ్య నుంచి మురికి నీరు ప్రవహిస్తుండటంతో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు విషసర్పాల సంచారం**

**- ఇరిగేషన్ అధికారులు చొరవ చూపాలి**

**రామన్నపేట ఆగస్టు 18( వార్త వేదిక సూర్య)**

రామన్నపేట మండలంమునిపంపుల గ్రామంలోని దళిత కాలనీలో ఇండ్ల మధ్య నుంచి ప్రవహిస్తున్న రాచకాల్వ కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో కాలనీని పరిశీలించడం జరిగింది. కాల్వలో మురికి నీరు నిలిచి దుర్గంధం వెదజల్లడంతో పాటు, విషసర్పాలు, ఇతర విషపురుగులు ఇండ్లలోకి వస్తున్నాయని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. మురికి నీటి కారణంగా కాలనీ ప్రజలు అనారోగ్యాల బారిన పడే ప్రమాదం ఉందని వారు తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి, గ్రామ సర్పంచ్ బొడ్డుపల్లి వెంకటేశం మాట్లాడుతూ కాలనీ ప్రజల ఆరోగ్య భద్రతను దృష్టిలో పెట్టుకుని ఇరిగేషన్ అధికారులు రాచకాల్వ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాల్సిన అవసరం ఉందన్నారు. కాల్వకు ఇరువైపులా రక్షణ గోడలు నిర్మించాలని, మురికి నీరు సక్రమంగా ప్రవహించేలా స్లాబ్ ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను కోరారు. కాల్వ సమస్యను వెంటనే పరిష్కరించి దుర్గంధం, దోమలు, విషసర్పాల బెడద నుంచి కాలనీ ప్రజలను కాపాడాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజారోగ్యానికి ముప్పు కలిగించే ఇటువంటి సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా అధికారులు తక్షణమే చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటి సభ్యులు తొలుపునూరి శ్రీనివాస్, శాఖ కార్యదర్శి తాళ్లపల్లి జితేందర్,వార్డు సభ్యులు గంటెపాక శ్రీను, బూడిద నర్సింహా,నాయకులు తొలుపునూరి చంద్రశేఖర్,బూడిద బిక్షం, ఉంద్రాతి నర్సింహా,ఎండీ మైనొద్దీన్,జోగుల శ్రీనివాస్, గునుగుంట్ల సత్యనారాయణ కాలనీ ప్రజలు పాల్గొన్నారు.



## సర్వాయి పాపన్న స్ఫూర్తితో కష్టజీవుల రాజ్యం కోసం పోరాటం చేద్దాం

**- ఎర్ర రవీందర్ బావుండ్లపల్లి బాలరాజు**



**రామన్నపేట ఆగస్టు 18 (వార్తా వేదిక సూర్య) :** సర్దార్ సర్వాయి పాపన్న 376 వ జయంతి సందర్భంగా స్థానిక సుభాష్ సెంటర్లో పాపన్న చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించిన ఈ సందర్భంగా కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎర్ర రవీందర్ జిల్లా సహాయ కార్యదర్శి భావనల పెల్లి బాలరాజు మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న పోరాట స్ఫూర్తితో కష్టజీవుల రాజ్యం కోసం పోరాటం చేయాలని మాట్లాడినారు .పాపన్న విగ్రహం ట్యాంకుబండు పై ఏర్పాటు చేయాలని 10 సంవత్సరాల నుండి కేజీ కేఎస్ సుదీర్ఘంగా పోరాటం చేసిన ఫలితంగా ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం విగ్రహాన్ని ఏర్పాటు చేయడం ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం అదేవిధంగా కల్లుగీత కార్మికుల సమస్యలు పెండింగ్ ఎక్స్గ్రేషియా సహకార సంఘాలకు 6000 కోట్లు బడ్జెట్ కేటాయించాలని అర్హులైన వారందరికీ మోటర్ బైక్లు ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేస్తున్నాం ఈ సమావేశంలో కేజీ కేఎస్ మండల అధ్యక్షులుకునూరు మల్లేశం మండల కోశాధికారి మునుకుంట్ల లెనిన్ కునూరు శ్రీనివాస్ కొండ మల్లేశం కంభంపాటి శ్రీనివాస్ బాలగోని నరసింహ గంగపురం యాదయ్య బోయపల్లి రామలింగయ్య ఎర్ర మహాలింగం చెరుకు శివరాజా గోపగోనిని శంకరయ్య కోనూరు నరసింహ గుండు లింగయ్య ఆకిటి యాదయ్య ఎర్ర మల్లేశం వీరమల్ల ముత్తయ్య గోపగోని నరసింహ గోపగోని సహదేవు వీరమల్ల శివకుమార్ శంకర్ గోపగోని గోపాల్ ఆకిటి స్వామి కొత్త మల్లేశం బావుండపల్లి సత్యం కల్లూరి మల్లేశం వీరమల్ల లింగస్వామి కోనూరు సుధాకర్ కొండ రవీందర్ పజలు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాలకు కంప్యూటర్స్ బహుమతి





**రామన్నపేట ఆగస్టు 18 (వార్తా వేదిక సూర్య ) :** రామన్నపేట మండలం, వెల్లంకి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలకు, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే వేముల వీరేశం ఆదేశానుసారం వెల్లంకి గ్రామ మాజీ ఎంపీటీసీ,యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ తిమ్మాపురం మహేందర్ రెడ్డిప్రాథమిక పాఠశాలకు రెండు కంప్యూటర్లను ఒక ప్రింటరును బహుకరించారు. ఈ కార్యక్రమంలో వెల్లంకి గ్రామ సర్పంచ్ శ్రీమతి ఇడెం రాధ శ్రీనివాస్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి గ్రామస్తులందరూ కృషి చేస్తున్నందుకు ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. అదేవిధంగా ప్రాథమిక పాఠశాలకు శిథిలావస్థలో ఉన్న గదుల స్థానంలో కొత్త గదులను ఎమ్మెల్యే సహకారంతో మంజూరు చేయించాలని కోరారు. మాజీ ఎంపిటిసి శ్రీ తిమ్మాపురం మహేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధిలో ఎల్లప్పుడూ ముందుంటామని, అదేవిధంగా శిథిలావస్థలో ఉన్న గదుల స్థానంలో రెండు అదనపు గదులను ఎమ్మెల్యే సహకారంతో తీసుకువస్తామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో "గ్రామ"రాజ చైర్ పర్సన్ పులగం సులోచన గారు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పల్లె మోహన్ రెడ్డి, ఉపాధ్యాయులు ఇట్టే సోమిరెడ్డి , ఉయ్యాల బిక్షమయ్య, మందుగుల వెంకటయ్య , ఇడెం స్వరూప సేవా ట్రస్ట్ చైర్మన్ ఇడెం శ్రీనివాస్ గారు, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అయిటిపాముల పెద్దులు,నాయకులు గంజి నర్సింహ,భాస్కర్, చక్రపాణి, గోషిక కొండల్ రెడ్డి,కనుత్తాల భాస్కర్ రెడ్డి, ఎడ్ల సంజీవ రెడ్డి, రుద్ర వెంకటేష్,మిరియాల నరేశ్, మిరియాల వెంకటేష్,గోధుమల సోమప్ప తదితరులు పాల్గొన్నారు

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2, సంచిక : 91 || బుధవారం ఆగస్టు, 19, 2026 ||



# యాదాద్రి భువనగిరి

## నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పథకంలో ముందుకు తీసుకెళ్తా

- ఎమ్మెల్యే సామేల్



**మోత్కూరు, ఆగష్టు 18 ( వార్త వేదిక సూర్య):** తుంగతుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పథకంలో ముందుకు తీసుకెళ్లడమే లక్ష్యంతో ముందుకు సాగుతున్నానని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ అన్నారు. మంగళవారం ఈ మేరకు ప్రభుత్వ కార్యదర్శి టూ లీగల్ అఫైర్స్ లేజీ స్లేటివ్ అఫైర్స్ అండ్ జస్టిస్ బి పాపిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి తుంగతుర్తి నియోజవర్గ అభివృద్ధి పనుల కోసం అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా సామేల్ మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న మౌళిక సదుపాయాలు, న్యాయ పరమైన పలు అంశాలపై సంబంధిత అధికారులతో సమన్వయంతో ముందుకు సాగేందుకు చర్చలు జరిపినట్లు తెలిపారు. ప్రజాసమస్యలే ధ్యేయంగా పనిచేస్తున్నానని పేర్కొన్నారు.

## బాలల హక్కులపై అవగాహన



**మోత్కూరు/ అడ్డగూడూరు ఆగస్టు 18 ( వార్త వేదిక సూర్య):** బాల్య వివాహాలు నిర్మూలన, బాల కార్మిక వ్యవస్థ, బాలల హక్కుల పరిరక్షణపై ప్రతి ఒక్కరూ కలిగి ఉండాలని పోప్ సంస్థ ఉమ్మడి మోత్కూరు మండల కోఆర్డినేటర్ కురిమేటి యాదయ్య అన్నారు. మంగళవారం అడ్డగూడూరు మండలంలోని ఆజీంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జస్ట్ రైట్స్ వారి సహకారంతో బాలల హక్కులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుడ్ టచ్, బ్యాడ్ టచ్ మానసిక, శారీరక వేధింపులు ఎదురైనప్పుడు విద్యార్థినులు అనుసరించాల్సిన పద్ధతులు, మెలకువలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే రమేష్, ఉపాధ్యాయులు తిరుమల దేవి, నర్సింహ్మా,స్వాతి, రామచంద్రు, వీరయ్య, వెంకటేశ్వర్లు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు



**వలిగొండ: ఆగస్టు 18 (వార్తా వేదిక సూర్య) :** వలిగొండ పట్టణ కేంద్రంలో మంగళవారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను గౌడ సంఘం నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తెలంగాణ బహుజన ఆత్మగౌరవానికి, వీరత్వానికి ప్రత్యేకంగా నిలిచిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సబ్బండ వర్గాల ప్రజలకు రాజకీయ సామాజిక సమానత్వం కోసం చేసిన కృషి మరచిపోలేనిదని కుల మతాల వివక్ష లేకుండా అన్ని వర్గాలు రాజ్యాధికారంలో భాగస్వామ్యం కావాలని సమసమాజ ప్రజాస్వామిక స్ఫూర్తితో మొగల్ చక్రవర్తుల కు వ్యతిరేకంగా పోరాడి గోల్కొండ కోటపై జెండా ఎగరవేసిన గొప్ప బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కుంభం వెంకట్ పాపిరెడ్డి,గీత కార్మిక సంఘం అధ్యక్షుడు కొండూరు అంజయ్య, పబ్బు స్వామి గౌడ్, బత్తిని దేవేందర్ గౌడ్, మారగోని సత్యనారాయణ, రాగిర్ మధు, బత్తిని నరసింహ,బందరాపు లింగస్వామి, పబ్బు సురేందర్ , పంజాల రమేష్,కొండూరు వెంకన్న, శ్రీరాములు,పాలకూర వెంకటేశం, మారగోని శ్రీనివాస్, బొడిగె సుదర్శన్, బత్తినిశేఖర్ ,బత్తిని శెట్టయ్య, కొండూరు సాయి, పబ్బు మల్లయ్య సత్తయ్య,తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా సర్ధార్ పాపన్న జయంతి వేడుకలు



**చౌటుప్పల్ ఆగస్టు 18 వార్తావేదిక సూర్య**
చౌటుప్పల్ మండలం ఎల్లగిరి గ్రామ పరిధిలో శ్రీ కంఠమహేశ్వరగౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ పాపన్న 376వ జయంతి సందర్భంగా మంగళవారం ఆయన చిత్రపటానికి పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎల్లగిరి గ్రామ సర్పంచ్ రిక్కల మహేందర్ రెడ్డి మాట్లాడుతూ సర్వాయి పాపన్న గౌడ్ సామాజిక ంగా, ఆర్థికంగా బహుజనులను ఏకం చేసిన గొప్ప వీరుడని అందుకే తెలంగాణ ప్రభుత్వం పాపన్న విగ్రహాన్ని ట్యాంక్ బాండ్ పై ఏర్పాటు చేస్తున్నారు ఇది ప్రజా ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతుంది. గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్నా నా దృష్టికి తీసుకుని వస్తే తక్షణమే పరిష్కరిస్తామని తెలిపారు. శ్రీ కంఠమహేశ్వరగౌడ సంఘ అధ్యక్షులు మారగోని అశోక్ గౌడ్ మాట్లాడుతూ..బడుగు బలహీన వర్గాలపై జరుగుతున్న దౌర్జన్యానికి భూస్వాములు, పెత్తందార్లకు వ్యతిరేకంగా గోల్కొండ కుతుబ్ షాహీల తో పోరాడి గోల్కొండ కోటను స్వాధీనం చేసుకొని పరిపాలించిన వీరుడు సర్దార్ పాపన్న అన్నారు. రకరకాల భూమి పన్నులకు వ్యతిరేకంగా పోరాడి, భూస్వాముల వంచనతో ప్రాణం త్యాగం చేసిన ధీరుడు అని చరిత్ర లిఖించని మహనీయుడు కార్యక్రమంలో కొనియాడారు.

ప్రధాన కార్యదర్శి మార గోని జంగయ్య గౌడ్ మాట్లాడుతూ గోల్కొండ కోటని పాలించిన పాపన్న మొగల్ చక్రవర్తులపై దండెత్తిన మొదటి తెలంగాణ పోరుబిడ్డ,బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి పాటుపడిన వ్యక్తిగా కీర్తించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి, వార్డుమెంబెర్ ఇబ్రహీం, సందీప్,సంతోష బలగొని నర్సింహ్మా, కొత్త శ్రీశైలం, మారగోని అశోక్, జంగయ్య దయాకర్, పెద్ద అంజయ్య గౌడ్,చిన్న, గౌడ్, శ్రీను, మల్లేశం, కొమ్మ గొని శీను, పల్సశీ అంజయ్య గౌడ్,తెనుగు అంజయ్య, పుట్ట నాగరాజు, కరొబార్ నవ్య గ్రామస్థులు పాల్గొన్నారు.

# పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయాలి

- ఈ నెల 29 నుంచి 31 వరకు సీపీఐ(ఎం) పాదయాత్రలి
- రౌండ్‌టేబుల్ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఎండీ జహంగీర్, ఏఐకేఎంఎస్ అధ్యక్షులు మామిడాల భిక్షపతి, బస్వాపూర్ ప్రాజెక్టు భూనిర్వాసితుల నాయకులు కాలభైరవ

**భువనగిరి టౌను ఆగస్టు 18 వార్తావేదిక సూర్య**
యాదాద్రి భువనగిరి జిల్లాలో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను వెంటనే పూర్తి చేయాలని సీపీఐ(ఎం) డిమాండ్ చేసింది. ఈ నెల 29,30,31 తేదీల్లో భువనగిరి పట్టణంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం నుంచి ఇందిరాపార్క్ ధర్నాచౌక్ వరకు పాదయాత్ర నిర్వహించనున్నట్లు పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఎండీ జహంగీర్ తెలిపారు. మంగళవారం భువనగిరిలోని సీపీఐ(ఎం) కార్యాలయంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ అధ్యక్షతన నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. జిల్లాలో దాదాపు 20 ఏళ్లుగా పలు సాగునీటి ప్రాజెక్టులు పెండింగ్‌లో ఉన్నాయని అన్నారు. ప్రజలు, రాజకీయ పార్టీలు ఆందోళనలు చేపట్టినప్పుడు అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందిస్తున్నారని, ఆ తర్వాత సమస్యలను మళ్లీ పట్టించుకోవడం లేదని విమర్శించారు. బస్వాపురం ప్రాజెక్టు పూర్తి చేయాలి అని బస్వాపురం ప్రాజెక్టు దాదాపు 90 శాతం పూర్తయిందని, మిగిలిన పనులు పూర్తి చేస్తే రైతులకు నీరు అందించే అవకాశం ఉందని జహంగీర్ తెలిపారు. నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించేందుకు సుమారు రూ.420 కోట్లు అవసరమని అధికారులు చెబుతున్నారని అన్నారు. నిర్వాసితుల సమస్యలను పరిష్కరించకుండా రిజర్వాయర్‌లో నీటిని నింపితే సమీప గ్రామాలు, తండాలు మునిగిపోయే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. గంధమల్ల, చర్లగూడపై శ్రద్ధ చూపాలి అని వారు డిమాండ్ చేశారు. చర్లగూడ ప్రాజెక్టు సుమారు 12 టీఎంసీలు, గంధమల్ల ప్రాజెక్టు 1.4 టీఎంసీల సామర్థ్యంతో ఉన్నాయని తెలిపారు.



గంధమల్ల ప్రాజెక్టుకు శంకుస్థాపన జరిగి ఏడాది దాటినా పనుల్లో ఆశించిన పురోగతి లేదని విమర్శించారు. శివన్న గూడెం ప్రాజెక్టు అంచనా వ్యయం సుమారు రూ.6,200 కోట్లు కాగా, ఇప్పటివరకు రూ.1,500 కోట్ల మేర పనులు జరిగినట్లు తెలిపారు. నిధులు సరిపోక పనులు నెమ్మదిగా సాగుతున్నాయని అన్నారు. చౌటుప్పల్, నారాయణపురం ప్రాంతాలకు నీరు అందించే ప్రతిపాదనలను కూడా ప్రభుత్వం ముందుకు తీసుకెళ్లాలని కోరారు. కాల్వల పరిస్థితి కూడా దయనీయం ధర్మారెడ్డిపల్లి, పిల్లాయిపల్లి, బునాదిగాని కాల్వల రెండో దశ పనులు నిధుల కొరతతో నిలిచిపోయాయని జహంగీర్ తెలిపారు. ఆలేరు ప్రాంతంలో కాల్వలు తవ్వి, లైనింగ్ చేసినా దాదాపు పదేళ్లుగా నీరు అందడం లేదన్నారు. బృందావన్ కాల్వలో చెత్త పేరుకుపోయి నీటి ప్రవాహానికి అడ్డంకులు ఏర్పడ్డాయని, ఆసిఫ్‌నగర్ కాల్వ నిర్వహణ కూడా సరిగా లేదని అన్నారు. మూసీ ప్రక్షాళనతో నీటి సమస్యకు పరిష్కార ంమూసీ ప్రక్షాళనను కేవలం రోడ్ల విస్తరణ, పర్యాటక అభివృద్ధికే పరిమితం చేయకుండా సాగు, తాగునీటి అవసరాలను కూడా దృష్టిలో పెట్టుకో వాలని సీపీఐ(ఎం) నాయకులు కోరారు. గోదావరి జలాలను మూసీతో అనుసంధానం చేసే అవకాశం, రిజర్వాయర్లు, కాల్వలకు నీరు అందించే ప్రణాళికను ప్రభుత్వం స్పష్టంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్ నుంచి బాపూఘాట్ వరకు మూసీ ప్రక్షాళన పనులకు నిధులు కేటాయిస్తున్న ప్రభుత్వం యాదాద్రి భువనగిరి జిల్లాలోని ప్రాంతాలకు కూడా సమాన ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. షామీర్‌పేట రిజర్వాయర్‌ను కూడా గతంలో ప్రతిపాదించిన విధంగా వినియోగించి ఈ ప్రాంతానికి సాగునీరు అందించే అవకాశాలను పరిశీలించాలని అన్నారు. 29 నుంచి పాదయాత్ర పెండింగ్ ప్రాజెక్టులపై ప్రభుత్వం కదిలేలా పెద్ద ఎత్తున ఉద్యమం చేపట్టాలని సీపీఐ(ఎం) నిర్ణయించింది. ఈ నెల 29, 30, 31 తేదీల్లో భువనగిరిలో పాదయాత్ర నిర్వహించి, అనంతరం ఇందిరాపార్క్ వద్ద బహిరంగ ధర్నా చేపట్టనున్నట్లు తెలిపారు.

పాదయాత్రను మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు, సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యుడు ఎస్.వీరయ్య ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఇందిరాపార్క్ వద్ద జరిగే ధర్నాకు జాన్ వెస్లీ, జూలకంటి రంగారెడ్డి తదితరులు హాజరవుతారని చెప్పారు. యాదాద్రి భువనగిరి జిల్లాల్లో పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టుల కోసం ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందని సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ నాయకుడు మామిడాల బిక్షపతి మాట్లాడుతూ 1987 నుంచి నీటి కోసం వామపక్ష పార్టీలు, ప్రజాసంఘాలు అనేక ఉద్యమాలు నిర్వహించాయని గుర్తు చేశారు. అప్పటి ఉద్యమాల ఫలితంగానే దేవాదుల ప్రాజెక్టు ప్రారంభమైందన్నారు. దేవాదుల ప్రాజెక్టును తపాస్‌పల్లి నుంచి షామీర్‌పేట వరకు పూర్తి చేసి ఉంటే భువనగిరితో పాటు పలు జిల్లాలకు సాగు, తాగునీటి ప్రయోజనం కలిగేదని అన్నారు. బస్వాపురం నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలి బస్వాపురం ప్రాజెక్టు నిర్వాసితులు. కాలభైరవ మాట్లాడుతూ. పరిహారం, ఆర్అండ్ఆర్ ప్యాకేజీ వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.

2016--17లో మార్కెట్ ధర ఎకరాకు రూ.25--30 లక్షలు ఉండగా, తమకు రూ.15 లక్షలే చెల్లించారని అన్నారు. 2019లో 18 ఏళ్లు నిండిన యువతకు ఆర్అండ్ఆర్ ప్యాకేజీ, ప్లాట్లు ఇస్తామని హామీ ఇచ్చారని, ఇప్పటికీ అమలు కాలేదని తెలిపారు. ఉపాధి కోసం గ్రామం విడిచి వెళ్లిన 79 కుటుంబాలకు కూడా ఆర్అండ్ఆర్ ప్యాకేజీ ఇవ్వాలని కోరారు. వీరితోపాటు పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరు బాలరాజు కల్లూరి మల్లేశం దాసరి పాండు బూరుగు కృష్ణారెడ్డి బీఎస్పీ నాయకులు బట్టు రామచంద్ర య్య రాచకొండ జనార్ధన్ కళ్లెపు అడువయ్య ఇక్కిరి సహదేవ్ గడ్డం నాగరాజు చిరబోయిన రాజయ్య సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మండల కార్యదర్శులు ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గొర్రెల మేకల పెంపకం ధరల మహాసభను జయప్రదం చేయండి

- గొర్రెల మేకల సంఘం
గౌరవ అధ్యక్షులు బండారి నరసింహ



**చౌటుప్పల్ ఆగస్టు 18 వార్తా వేదిక సూర్య**
తెలంగాణ గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం చౌటుప్పల్ మండలం జనరల్ బాడీ సమావేశం కొండే శ్రీశైలం అధ్యక్షతన మంగళ వారం నిర్వహించారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు బండారు నరసింహ హాజరై మాట్లాడుతూ ఈనెల 22 23 24 తేదీల్లో గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం రాష్ట్ర 4 వ మహాసభలు చెంగిచెర్లలో జరుగుతున్నాయని రాష్ట్ర మహాసభలో రాష్ట్ర నలుమూలల నుండి హాజరైన ప్రతినిధులతో సమస్యలపై చర్చించడం జరుగుతుందని పెంపకం దారు లు పోరాడి సాధించుకున్న ప్రభుత్వాలు ఇచ్చిన జీవో 1016.559. లను అమలు విషయంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని పెంపకం దారులకు వృద్ధాప్య పెన్షన్ 5000 రూపాయలు ఇవ్వాలని ప్రమాదం జరిగినప్పుడు ఎక్స్రేషియా 10 లక్షల రూపాయలు ఇవ్వాలని ప్రతి గ్రామంలో సొసైటీలకు కమ్యూనిటీ హాల్ ని ప్రభుత్వ నిధులతో నిర్మించి ఇవ్వాలని మూగజీవాల మేత కోసం తుమ్మ చెట్లు యాప సుబాబుల్నాటి వాటిని పెంచాలని ప్రతి గ్రామంలో మూగజీవాల కోసం నీటితోట్లు నిర్మాణం చేసి త్రాగునీరు అందించాలని మందుల వద్దనే వైద్య సౌకర్యం అందించాలని కుక్కల దొంగల బెడదల నుండి పెంపకం దారులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు సమావేశంలో సంఘం జిల్లా కమిటీ సభ్యులు గుణమోని ఐలయ్య నాయకులు అన్నం రాజు కాసం వెంకటేశం వట్టి లింగస్వామి జెనిగల శ్రీశైలం పెంబర్ల మల్లయ్య దొడ్డి బీరయ్య నూనె గోవర్ధన్ దొడ్డి మల్లయ్య రాసాల జంగయ్య బర్మా గణేష్ జంగం శివకుమార్ దొడ్డి రాజు బర్మా శ్రీశైలం నూనె హనుమంతు శంకరయ్య తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా సర్వాయి పాపన్న జయంతి



**చౌటుప్పల్ ఆగస్టు 18 వార్తా వేదిక సూర్య**
చౌటుప్పల్ మున్సిపల్ కార్యాలయం లో ఘనంగా జోహార్ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కు--- జోహార్ అంటూ జయంతి వేడుకలు మంగళవారంచౌటుప్పల్ పట్టణంలోని చౌటుప్పల్ పురపాలక సంఘం కార్యాలయంలో బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి మొగుదాల పావని రమేష్ గౌడ్ లిఅధ్యక్షత వహించారు.కార్యక్రమంలో భాగంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ మేనేజర్ అంజయ్య, మున్సిపల్ కౌన్సిలర్లు, కొసనం రాకేష్ రెడ్డి, పూదరి యాదయ్య, కొయ్యడ శేఖర్, బద్రి గాలయ్య, పాక చిరంజీవి, చింతల ఉమామహేశ్వరి సాయిలు, పిల్లలమర్రి మధుసూదన్, కో-ఆప్షన్ సభ్యులు పస్తం గంగా రాములు, మరియు నాయకులు ఉడుగు రమేష్, బత్తుల దాసు, షేక్ జానీ బాబా, పల్లె సురేందర్ రెడ్డి ,వివిధ రంగాల గౌడ సంఘ ప్రముఖులు, గౌడ సంఘ యువజన నాయకులు, మున్సిపల్ కార్యాలయ వార్డ్ అధికారులు, సిబ్బంది పాల్గొని సర్వాయి పాపన్న ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. పాపన్న గౌడ్ బహుజనుల హక్కుల కోసం పోరాడిన యోధుడని కొనియాడారు. "సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కు --జోహార్" అంటూ నినాదాలు చేస్తూ జయంతి వేడుకలను విజయవంతం చేశారు.

## స్నేహితుని కూతురు వివాహానికి ఆర్థిక సహాయం అందజేత

**చౌటుప్పల్ ఆగస్టు 18 వార్తా వేదిక సూర్య :** చౌటుప్పల్ మండలంలోని పంతంగి గ్రామానికి చెందిన బరక యాదయ్య కొన్ని సంవత్సరాల క్రితం అకాల మరణం చెందారు అతనికి ఒక కుమార్తె ఉన్నది ఆ కుమార్తె వివాహము ఈనెల 19 రోజున వివాహం ఉన్నందున జడ్పీహెచ్ఎస్ ఎస్ఎస్సి 1997-98 పదవ తరగతి బ్యాచ్ క్లాస్ మెంట్స్ అందరూ విద్యార్థులు కలిసి తమ తోటి స్నేహితుడు లేకున్నా మేమున్నామని భరోసా కల్పించి సుమారు 80000 రూపాయల ఫర్నిచర్ ఇప్పించి ఆర్థిక సాయం చేసి తమ మానవత్వం చాటుకున్నారు.




Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305**, Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**